


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


క్రికెట్ కోసం చనిపోవాలనుకున్నా




సంపుటి : 14 | సంచిక : 102 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 11-04-2026 | పేజీలు :12 | వెల :03/-







# పీఎన్జీ కనెక్షన్ తీసుకుంటే రూ.2,400 సబ్సిడీ



అమరావతి: ఎల్పీజీ గ్యాస్ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పీఎన్జీ కనెక్షన్లు తీసుకునే దీపం-2 పథకం లబ్ధిదారులకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు. ఇరాన్, ఇజ్రాయెల్ - అమెరికా యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్ సంక్షోభం తలెత్తిన విషయం తెలిసిందే. ఈ యుద్ధానికి తాత్కాలిక బ్రేక్ పడినా దాని ప్రభావం ఇప్పుడే తగ్గేలా కనిపించడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనూ కొన్ని రోజులుగా వంట గ్యాస్ సమస్య తలెత్తింది. ఈ మేరకు ఎల్పీజీ గ్యాస్ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పీఎన్జీ కనెక్షన్లు తీసుకునే దీపం-2 పథకం లబ్ధిదారులకు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించారు.'ఆంధ్రప్రదేశ్ పీఎన్జీ సబ్వెన్షన్ స్కీమ్' పేరుతో ఏడాదికి రూ.2,400 రాయితీ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు సీఎం చంద్రబాబు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో నగదు జమ అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. వినియోగదాలను ఎల్పీజీ నుంచి పీఎన్జీకి ప్రోత్సహించేలా సబ్సిడీ విస్తరించాలని పథక రచన చేశారు. 2 నెలలకోసారి 6 విడతల్లో నగదు చెల్లింపు చేయనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీపం-2 అర్హత గల డొమెస్టిక్ పీఎన్జీ కనెక్షన్ కలిగిన లబ్ధిదారులు మాత్రమే దీనికి అర్హులని సీఎం చెప్పారు. ఎల్పీజీ, పీఎన్జీలో ఏదో ఒక దానికే సబ్సిడీ వర్తింప చేయాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కేసీఆర్‌తో మాజీ మంత్రి జీవన్ రెడ్డి భేటీ



హైదరాబాద్, ఏప్రిల్ 10 తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి మరియు సీనియర్ నాయకుడు టి. జీవన్ రెడ్డి శుక్రవారం నాడు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతో ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నివాసానికి చేరుకున్న జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించడమే కాకుండా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో ముఖ్యంగా జగిత్యాల నియోజకవర్గంలో సరికొత్త సమీకరణాలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కేసీఆర్‌ను కలిసిన సమయంలో జీవన్ రెడ్డి అత్యంత భావోద్వేగానికి లోనయ్యారు. "అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కడ ఉన్న వారందరినీ ఆకట్టుకున్నాయి. గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, ఈ కలయిక ప్రాధాన్యత సంతరించుకుంది.

# పాక్ వల్లే లెబనాన్‌పై అయోమయం



న్యూఢిల్లీ ఏప్రిల్ 10, 2026 : పాకిస్థాన్‌కు విజయోత్సవ రోజు. ఎందుకంటే అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడం ద్వారా ఎన్నో ఏండ్ల తర్వాత అతిపెద్ద దౌత్య విజయాన్ని పాక్ సాధించింది.ఇరాన్‌కు ఒకలా, అమెరికాకు మరోలా ఒప్పంద అంశాలు అయితే ఆ ఆనందం పాక్‌కు ఎంతోసేపు నిలవలేదు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ స్థాయిలో దాడి జరపడంతో కాల్పుల విరమణ ఒప్పందం ఆదిలోనే నీరుగారిపోయింది. ఇరాన్ మిత్రదేశమైన లెబనాన్‌పై జరిగిన ఈ దాడి కారణంగా వందలాది మంది మరణించారు.

# సూచీల ర్యాలీకి బ్రేక్ -సెన్సెక్స్ 931



ముంబై, ఏప్రిల్ 9 : నిఫ్టీ 222 పాయింట్ల పతనం దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగేలా ప్రకటించిన సీజ్ ఫైర్‌పై అనిశ్చితి నెలకొనడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యాయి. ప్రధానంగా ఫైనాన్షియల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి. దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస లాభాలకు బ్రేక్ పడింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగేలా ప్రకటించిన సీజ్ ఫైర్‌పై అనిశ్చితి నెలకొనడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు గురయ్యాయి. ప్రధానంగా ఫైనాన్షియల్, బ్యాంకింగ్, ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా కోల్పోయాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. సంకేతాలు నష్టాలను మరింత పెంచాయి. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 931.25 పాయింట్లు లేదా 1.20 శాతం పతనం చెంది 76,631.65 వద్దకు జారుకున్నది.

# వాట్సాప్‌ను నమ్మలేము -ఎలాన్ మస్క్



టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వాట్సాప్‌పై మరోసారి విమర్శలు గుప్పించారు. వాట్సాప్‌ను నమ్మలేమని వ్యాఖ్యానించారు. వాట్సాప్ తన యూజర్ల డేటాను ఎక్స్‌టర్నల్ కాంట్రాక్టర్లు, థర్డ్ పార్టీ వ్యక్తులు చదివేందుకు సీక్రెట్‌గా అనుమతిస్తోందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై మస్క్ ఈ మేరకు స్పందించారు. వాట్సాప్‌ను నమ్మలేమని అన్న మస్క్.. తన మెసేజింగ్ ప్రొడక్ట్ ఎక్స్ చాట్‌కు కూడా ప్రచారం కల్పించుకునే ప్రయత్నం చేశారు. మెసేజింగ్, వీడియో, వాయిస్ కాల్స్ కోసం జనాలు వెంటనే ఎక్స్ చాట్‌కు మారాలని సూచించారు. ఎక్స్ చాట్‌తో యూజర్లకు అసలైన ప్రైవసీ దక్కుతుందని చెప్పారు.

# ఎగుమతులు డీలా



లుథియానా, ఏప్రిల్ 9 : దెబ్బకు 2-3% పడిపోవచ్చు దేశీయ వస్తూత్పత్తి ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 2-3 శాతం క్షీణించవచ్చని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) అంచనా వేస్తున్నది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు ఇందుకు కారణమని ఎఫ్ఐఈవో అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. భారతీయ ఎగుమతి ఎగుమతులు గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 2-3 శాతం క్షీణించవచ్చని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) అంచనా వేస్తున్నది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అంతర్జాతీయంగా ఏర్పడిన అనిశ్చిత పరిస్థితులు ఇందుకు కారణమని ఎఫ్ఐఈవో అధ్యక్షుడు ఎస్‌సీ రల్హాన్ గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. మార్చి ఎగుమతుల్లో 7-8 శాతం పతనం చూసే వీలుందన్నారు. అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్ తదితర దేశాలదే. లక్ష్యంగా ఇరాన్ క్షిపణులను ప్రయోగిస్తుండటంతో ఉత్పత్తి ఆగిపోయింది.

# సర్పంచ్‌లకు సర్కార్ మొండిచేయి




హైదరాబాద్, ఏప్రిల్ 10: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కొత్త సర్పంచ్‌ల ఆకలి కేకలను కూడా పట్టించుకోవడం లేదు. ఊరూరా తిరుగుతూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ప్రభుత్వ పెద్దలు, గ్రామాల్లో ప్రథమ పౌరులకు ఇచ్చే అరకొర గౌరవ వేతనాన్ని కూడా ఇవ్వలేకపోతున్నది. మాజీ సర్పంచ్‌లు చేసిన పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల పరిస్థితి గాలిలో దీపంలా మారగా, కొత్త వారికి మూడు నెలల నుంచి వేతనాలు అందడం లేదు.రాష్ట్రవ్యాప్తంగా 12,702 గ్రామాల్లో గతేడాది డిసెంబర్ 22వ తేదీనే కొత్త పాలకవర్గాలు కొలువుదీరినా, ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన కనీస గౌరవం దకడం లేదు. నెలకు కేవలం రూ.6,500 గౌరవ వేతనం కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో రాష్ట్ర ఖజానా ఉన్నదా? అని సర్పంచ్‌లు నిలదీస్తున్నారు. మూడు నెలలకుగాను ఒక్కొక్కరికీ రూ.19,500 చొప్పున మొత్తం రూ. 24,76,89,000 ప్రభుత్వం బకాయి పడింది.

# 'అమెరికాతో ఆటలొద్దు' -జేడీ వాన్స్



అమెరికాతో ఆటలు ఆడాలనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించినందున శాంతి చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ అమెరికా వైఖరిని స్పష్టం చేశారు. తమ అధ్యక్షుడి ఆదేశాల మేరకు దౌత్యపరమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ సమయంలో ఇరాన్ తమతో ఆటలు ఆడాలని చూస్తే సహించబోమని వాన్స్ స్పష్టం చేశారు. ఆరు వారాలుగా క్షిపణుల మోతతో అట్టుడికిన పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించిన అమెరికా టెహ్రాన్‌తో దౌత్యపరమైన చర్చలకు సిద్ధమైంది. వెళ్లడానికి ముందు వాన్స్ పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి: ప్రిన్సిపాల్ లక్ష్మణరావు



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మోడల్ స్కూల్ లో ఈ నెల 12వ తేదీన జరిగే 6వ తరగతి ప్రవేశ పరీక్షకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...ప్రవేశ పరీక్ష నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు నిర్వహించబడుతుందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు గంట ముందే ఉదయం 9 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ నుండి వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పాఠశాల పరిసరాలల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## సర్వభూత దయయే తపస్సు

**ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమిద్దల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన సర్వభూతములపై దయకలిగి ఉండడమే నిజమైన తపస్సని, భూతదయ పరమాత్మప్రాప్తికి మార్గమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజులు కె. సిద్దారెడ్డి శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతంపై చేసిన ప్రవచనాలు,తెలుగు నాగరాజుబృందం చేసిన భజనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె.శివారెడ్డి, కె. నారాయణ, ఎస్.శేఖర్ రెడ్డి, గుండం వెంకట రెడ్డి, జి. జయమ్మ, పూజారి కరణం జ్యోతి, పి. రామలక్ష్మమ్మ, అరుణ లక్ష్మి, ఎ. ఎల్లమ్మ, కుమ్మరి వెంకట సుబ్బమ్మ, లక్ష్మిదేవి, సుబ్బలక్ష్మన్న, హరిత, శోభ, చెన్నమ్మపాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బేస్ బాల్ క్రీడల్లో సత్తా చాటి జాతీయ స్థాయి క్రీడలకు విద్యార్థి ఎంపిక

**దొర్నిపాడుఏప్రిల్ 10 పల్లెవెలుగు న్యూస్**



మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న మహమ్మద్అ ఫ్రీద్ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ బేస్బాల్ అండర్ 17 విభాగంలో సత్తా చాటి జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశ్వరి వ్యాయామమఉపాధ్యాయుడు దేవేంద్రలుతెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 నవంబర్ నెల 28 నుండి 30వ తేదీ వరకు అహోబిలం జడ్పీ పాఠశాలలో జరిగిన 69వ అంతర్ జిల్లా స్కూల్ గేమ్స్ బేస్బాల్ పోటీల్లో పదవ తరగతి చదువుతున్న మహమ్మద్ అఫ్రిద్ చక్కని ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించి 69వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికై నట్లు వారు తెలిపారు ,ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు, ఈ పోటీలు ఈనెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో జరుగుతాయి అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి ప్రకాష్ ,పుల్లయ్య, లలితా శ్యామల, కవిత ,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**నేడు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితో సిపిఐ, రైతు సంఘం నేతల చర్చలు.**

**రాంకో ముట్టడి తాత్కాలిక వాయిదా.. న్యాయం జరగకుంటే ఉద్యమం ఉధృతం.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరిక.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




భూమిని నమ్ముకున్న రైతును వంచిస్తూ, కాలుష్యంతో పంటలను నాశనం చేస్తున్న రాంకో సిమెంట్ యాజమాన్యంపై రాజీలేని పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ. సుబ్బారెడ్డి, జి. సోమన్నలు స్పష్టం చేశారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 10న చేపట్టదలచిన రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎస్పీల హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 11న (శనివారం) సిపిఐ, రైతు సంఘం నాయకులతో చర్చలు జరిపేందుకు మంత్రి ఆహ్వానించారని, ఈ చర్చల్లో రైతులకు న్యాయమైన పరిష్కారం లభించని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రాంకో ఫ్యాక్టరీ స్థాపన సమయంలో భూములిచ్చిన రైతులకు 'ఇంటికో ఉద్యోగం' ఇస్తామని నమ్మబలికిన యాజమాన్యం, నేడు స్థానిక యువతను విస్మరించడం దారుణమని నేతలు మండిపడ్డారు. గతంలో ప్రిజం సిమెంట్ పేరుతో సేకరించిన 29 వేల ఎకరాల భూములను ఫ్యాక్టరీ అవసరాల కోసం తీసుకొని, నేడు రాంకో యాజమాన్యం రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకోవడం అక్రమమన్నారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషతుల్యమైన కాలుష్యం వల్ల కొలిమిగుండ్ల ప్రాంతంలో వేరుశనగ, బత్తాయి, మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి వెలువడే విష వాయువులను పీల్చి స్థానిక ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. "దేశానికి వెన్నెముక అయిన రైతు కన్నా.. పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న కార్పొరేట్ శక్తులే పోలీసులకు ముఖ్యమైపోయారా?" అని వారు సూటిగా ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై సెక్షన్ 30 పేరుతో ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే సమస్యపై రైతులకు రూ. 75 వేల పరిహారం ఇప్పించిన నేటి మంత్రి, ఇప్పుడు అధికారంలో ఉండి కూడా న్యాయం చేయడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యస్. బాబా ఫక్రుద్దీన్, రైతు సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, నాయకులు మురళీధర్, సంజీవులు, జి. లక్ష్మీదేవి, డి. శ్రీనివాసులు, ధనుంజయ్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు. పోరాటానికి సహకరించిన కొలిమిగుండ్ల ప్రజలకు, రైతులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలిపారు.

# డిజిటల్ జనగణనతోనే దేశాభివృద్ధి సాధ్యం: ఇంచార్జ్ ఆఫీసర్ బి. భారతి





**పల్లె వెలుగు -ప్యాపిలి**

దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో సిబ్బంది అంకితభావంతో పనిచేసి గణనను విజయవంతం చేయాలని ఇంచార్జ్ ఆఫీసర్ బి. భారతి పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 'జనగణన-2027' రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న గణనకారులు, సూపర్వైజర్లకు ఆమె కీలక దిశానిర్దేశం చేశారు.శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గతానికి భిన్నంగా 2027 జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి సమాచారాన్ని ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల సమాచార సేకరణలో పారదర్శకత పెరగడమే కాకుండా, తప్పులు దొర్లే అవకాశం ఉండదని వివరించారు. ప్రజల నుంచి సేకరించే ప్రతి వివరమూ దేశ ప్రగతికి పునాది వంటిదని ఆమె పేర్కొన్నారు. అధికారులకు సూచనలు శిక్షణకు హాజరైన సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కళాశాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను ఆమె స్వయంగా తనిఖీ చేశారు. శిక్షణార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి, తాగునీటి సదుపాయంపై సంతృప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ శిక్షణకు ఆటంకం కలగకుండా ఇంటర్నెట్, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా పర్యవేక్షించారు. అనంతరం, క్షేత్రస్థాయిలో డేటా సేకరణ సమయంలో ఎదురయ్యే సవాళ్లు, సాంకేతిక సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పెద్ద సంఖ్యలో జనగణన సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ -పానీయాల ఆఫర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10:**



భారత్ గ్యాస్ వినియోగదారులూ! మీకో చక్కటి ఆఫర్! సుదూర ప్రాంతాల నుండి సిలిండర్ల కోసం వస్తున్నామన్న బెంగ వద్దు! అలసట అసలే వద్దు! సిలిండర్ కోసం వస్తున్న వారంతా చల్లని మజ్జిగ తాగి వెళ్ళండి! లేదా, మంచినీళ్లు తాగండి! అది కాకపోతే చల్లటి శీతల పానీయాలను ఇస్తున్నాం! తాగి చల్లగా ఇంటికి వెళ్ళండి! అంటూ వినియోగదారులను ఊరడిస్తున్నారు. గత నెల రోజుల క్రితం గ్యాస్ సంక్షోభం ఏర్పడడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. గ్రామాలలోకి గ్యాస్ వాహనం ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితుల్లో వినియోగదారులు దిక్కుతోచని పరిస్థితుల్లో అయోమయానికి గురి అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బండి ఆత్మకూర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రాజంరెడ్డి మనోహర్ రెడ్డి వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నారు. గ్రామాలలో సిలిండర్ వాహనం వెళ్లకుండా గిడ్డంగిలోనే సిలిండర్లను నిరాటంకంగా పంపిణీ చేసే చర్యలు చేపడుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో ఎండ వేడిమి కారణంగా గ్యాస్ గోడౌన్ కు వచ్చి సిలిండర్లను తీసుకొని వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వినియోగదారులు వేసవి తాపం నుండి సేద తీరేందుకు గోడంలోనే చల్లని పానీయాలు మజ్జిగలను అందజేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం ఏడు వరకు వినియోగదారులకు అందుబాటులో ఉండి సిలిండర్లను సరఫరా చేస్తూ వినియోగదారులను పానీయాలతో చల్లబుచ్చుతున్నారు. నిర్వాహకులు బియ్యగారి షాబిర్, రఫీ, ఫిరోజ్, కాలూరి ప్రసాద్ తదితరులు పానీయాలను అందజేస్తూ వినియోగదారుల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి కి 7 రోజులు జైలు శిక్ష





**పాణ్యం ఏప్రిల్ 10 పల్లె వెలుగు :**

మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 8 వ తేదీ సుమారు 32 మంది ప్రయాణికులతో మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ కోచ్ బస్సు హైదరాబాదు నుండి తిరుపతికి బయలుదేరి మరుసటి రోజు గురువారం తెల్లవారుజామున సుమారు 5:30 గంటలకు మండలంలోని తమ్మరాజు పల్లె ఘాట్ రోడ్డు కొచ్చెరువు వద్ద ఉన్న టీ స్టాల్ లో మొదటి డ్రైవర్ నరసయ్య టీ తాగి నిందితుడైన రెండవ డ్రైవర్ గుట్టి పాటి గోపి మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ టీ స్టాల్ నుండి సుమారు అర కిలోమీటర్ దూరం వెళ్ళగానే బస్సు నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన గల రైలింగ్ ను ఢీ కొట్టాడు వెంటనే బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళన చెందారు వెంటనే 112 కి ఫోన్ చేయగా పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి హైవే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్ ను బ్రీతింగ్ ఎనాలిజర్ మిషన్ ద్వారా పరీక్షించగా డ్రైవర్ గోపి మద్య మత్తులో ఉన్నట్లు తేలిందని తెలిపారు. కడప పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినా పోలీసులు నిందితుడిని కోర్టు వద్ద హాజరు పరచగా కోర్టు నిందితుడికి 7 రోజులు జైలు శిక్ష విధించి ట్రావెల్స్ బస్సును సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. హైవే పక్కన ఉన్న రైలింగ్ లేకపోయి ఉంటే 50 మీటర్ల లోయలో పడి పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని పోలీసులు తెలిపారు. ఎంతటి వారైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భక్తి పారవశ్యం: 4000 మందికి అన్నదానం





**హనుమాన్ శోభాయాత్రలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ సేవా స్ఫూర్తి**

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 10**

హోళగుంద మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో భక్తిభావం వెల్లివిరిసింది. ఈ వేడుకల్లో భాగంగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ చాటుకున్న సేవా స్ఫూర్తి స్థానికంగా చర్చనీయాంశమైంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, వేలమందికి అన్నప్రసాదం వితరణ చేసిన గోవింద గౌడ్ ఉదారతను గ్రామస్తులు మరియు హనుమాన్ మిత్రమండలి సభ్యులు కొనియాడారు. ఆయన సేవలను గుర్తిస్తూ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనను ,టిడిపి యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ ,భునేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ లను శాలువాతో కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం హనుమాన్ మిత్రమండలి సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ గోవింద్ గౌడ్ కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి సేవా కార్యక్రమంలో ముందుండి ప్రజలకు తోడ్పడుతున్న గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్ సేవా స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, కేవలం సేవా దృక్పథంతో ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం అవుతుందన్నారు.

# అసంపూర్ణ ఇండోర్ స్టేడియం పూర్తి చేయాలి





**ప్రత్యేక నిధులు కేటాయించి స్టేడియం పనులు పూర్తి చేయాలి.**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ వినతిపత్రం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణంలోని విట్టా కిష్టప్ప నగర్లో లో ఉన్నటువంటి ఇండోర్ స్టేడియంని వెంటనే నిధులు కేటాయించి పూర్తిచేయాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ శశిధర్ మాట్లాడుతూ 2018లో టీడీపీ ప్రభుత్వం రూ 2కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆర్టీసీ బస్టాండ్ వెనుక విల్లా కిష్టప్ప నగర్లో జిల్లా క్రీడా ప్రాధికారక సంస్థ 2017-18లో ఎన్టీఆర్ క్రీడా వికాస్ కేంద్రం ఇండోర్ స్టేడియం నిర్మాణానికి 2018 ఫిబ్రవరిలో ప్రారంభించారు. దాదాపు ఐదేళ్ల నుంచి మొండి గోడలకే పరిమి తమైంది ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా వడలేదు దీంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురయ్యారు ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదోని నుంచి ఎందరో రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణిస్తున్నారు. స్టేడియం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం ఇండోర్ స్టేడియం పనులు ఇప్పటికే 60 శాతం పూర్తయింది ఆదోని నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి స్పందించి ఇండోర్ స్టేడియం పనులను ప్రారంభించి వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడాకారులుగా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం.

# విజృంభిస్తున్న కాపర్ వైర్ దొంగలు

**40 విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ**





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10 :**

కాపర్ వైరు దొంగిలిస్తున్న దొంగలకు అడ్డు అదుపు లేకుండా పోతూ ఉంది. వరుస చోరీలకు పాల్పడుతూ రైతుల గుండెల్లో అలజడులు సృష్టిస్తున్నారు. అదను చూసి, ఏ మార్చి విద్యుత్ మోటార్లకు అమర్చిన కాపరు వైర్లను అర్ధరాత్రి పూట కొడవళ్లతో కోసి ఎత్తుకెళ్లి పోతున్నారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న భోజనం గ్రామంలో గురువారం రాత్రి 40, విద్యుత్ మోటార్లకు చెందిన కాపర్ వైర్లను అపహరించారు. దొంగిలించిన వైర్లను సంత జూటూరు భోజనం గ్రామాల మధ్య ఉన్న పొలిమేరలో వైర్లన్నింటిని కుప్పలుగా పోసి తగలబోసి అందులో ఉన్న కాపర్ వైర్లను తీసుకొని వెళ్లారు. మరో 10 రోజులు ఉంటే వరి పంట కోతకు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితులలో దొంగలు కాపర్ వైర్లను ఎత్తుకు వెళ్లడంతో అన్నదాతలు దిగులుతో తల్లడిపోతున్నారు. ఒక మీటర్ కాపర్ వైర్ 120 రూపాయల వరకు ధర ఉంది. ఒక్కో రైతు విద్యుత్ మోటార్కు వైరు అమర్చుకోవాలంటే 5000 రూపాయలు దాకా ఖర్చు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితులలో కాపర్ దొంగలు చోరీలకు పాల్పడుతూ ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పది రోజులకు ఒకసారి ఏదో ఒక ప్రాంతంలో దొంగలు కాపరు వైర్లను ఎత్తుకెళ్లిపోతున్నారు. కర్నూలు కడప కాలువ కట్ట ప్రాంతాలతో పాటు, కుందూనది, మద్దిలేరు వాగు పరివాహక ప్రాంతాలలో కూడా చోరీలు జరుగుతూ ఉన్నాయి. పది రోజుల క్రితం బండి ఆత్మకూరులో కూడా ఐదు మంది రైతులకు చెందిన కాపర్ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. నెల రోజుల క్రితం బండి ఆత్మకూరులో ఎత్తిపోతల పథకానికి సంబంధించిన లక్ష ఇరవై వేల రూపాయల కాపరు వైరుని కూడా ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం పంట కో తకు వచ్చే అవకాశం ఉండటంతో, రైతులు ముందుగానే విద్యుత్ మోటార్లను ఇంటికి తరలించుకుంటారన్న విషయాన్ని గుర్తించిన దొంగలు అదను చూసి కాపర్ వైర్లను కాజేస్తున్నారు. ఇ న్నిసార్లు దొంగతనాలు జరుగుతున్న పోలీస్ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండటం విచారించదగ్గ విషయం.

# సీనియర్ జర్నలిస్టు అనీఫ్ కుటుంబానికి అండగా నిలిచిన విలేఖరులు



**దొర్నిపాడు ఏప్రిల్ 10 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలో ‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌‌ాని‌వీ న్యూస్ సీనియర్ విలేకరిగా పనిచేస్తున్నటువంటి ావీణ హనీఫ్ అనారోగ్యంతో ఉండడంతో ఆయన కుటుంబానికి తాలూకా విలేకరుల సంఘం అండగా నిలిచి ఆయన కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటునిత్యావసర సరుకులను ాని‌వీ న్యూస్ సంస్థ చైర్మన్,సురేంద్ర మొబైల్స్ అధినేత నువ్వల ప్రసాద్ ఆర్థిక సహాయం అందజేశారు ,శుక్రవారం అనీఫ్ నివాసానికి వెళ్లి ఆయన స్థితిగతులను తెలుసుకొని అన్నివేళలా ఆయనకు, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ాని‌వీ న్యూస్ చైర్మన్ నువ్వలా ప్రసాద్ తెలిపారు, విషయం తెలుసుకున్న స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు అందరూ కలిసి ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అండగా మేమున్నామంటూ భరోసా మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎన్టీవీ హుస్సేన్ భాష, మహా న్యూస్ సుధాకర్, 99 టీవీ అరుణ్, ఏ ఎమ్ న్యూస్ సీఈఓ రమేష్, బ్యూరో చీఫ్ చంద్ర మరియు తాలూకా దొర్నిపాడు మండల విలేకరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ట్రాన్స్ కో ఏ.డీ.ఈ.గా బాధ్యతలు చేపట్టిన బైరీ రవి

**పోరుమామిళ్ల : ఏప్రిల్ 10: (పల్లె వెలుగు)**



మండల కేంద్రమైన పోరుమామిళ్ల సర్కిల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ట్రాన్స్ కో ఏ.డి.ఈ. బైరి రవి బాధ్యతలు స్వీకరించారు. వారిని ఏ.ఈ. మహేష్ కార్యాలయ సిబ్బంది సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏ.డీ.ఈ. బైరీ రవి మాట్లాడుతూ పోరుమామిళ్ల పరిధిలోని పోరుమామిళ్ల, కలసపాడు, కాశీనాయన మండలాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

# కార్యదర్శులకు పనిష్మెంట్ల కొరడా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10 :**



ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్ సిస్టం ( ఐ వి ఆర్ ఎస్ ) విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న కార్యదర్శుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తూ ఉంది. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ పనిష్మెంట్ల కొరడాను ఝులిపించారు. మార్చి 31 వరకు ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంలో తక్కువ శాతం నమోదైన గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బండి ఆత్మకూరు మండలంలో మూడు గ్రామపంచాయతీలు ఐవిఆర్ఎస్ కాల్స్ లో తక్కువ శాతం నమోదైనట్లుగా గుర్తించారు. పార్నపల్లి లో 33.3, ఎర్రగుంట్లలో 25 శాతం, ఈర్నపాడులో 36. 7 శాతం తక్కువగా నమోదు అయ్యాయి. ఈ మూడు గ్రామపంచాయతీ కార్యదర్శులకు పనిష్మెంట్ విధించాలని పంచాయతీరాజ్ కమిషనర్ నుండి జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు అందాయి. ఈ మేరకు ముగ్గురు కార్యదర్శులకు కోవెలకుంట్ల మండల పరిధిలో చెత్త సేకరించే విధానంలో ప్రజలకు అవగాహన కల్పించాలని మూడు రోజులపాటు పనిష్మెంట్ విధించారు. ఐవిఆర్ఎస్ కాల్స్ విధానంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామం పారిశుద్ధ విషయంలో నంబర్ వన్ గా నిలిచిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అయితే ఐవీఆర్ఎస్ కాల్స్ విషయంలో పార్నపల్లి గ్రామం తక్కువ శాతం నమోదు కావడం వింతగొలుపుతూ ఉంది. చెత్త సేకరణ విషయంలో ప్రజలకు ఐ వి ఆర్ యస్ కాల్స్ వచ్చిన నేపథ్యంలో, సేకరణ బాగా జరుగుతూ ఉంటే ఒకటి నొక్కమని లేకపోతే రెండునొక్కమని సిస్టం అడుగుతుంది. ఈ విషయంలో ప్రజలలో అవగాహన లేక రెండు నొక్కుతున్నారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ వచ్చిన నేపథ్యంలో కాల్ ను తిరస్కరించినప్పటికీ తిరస్కారం కిందే పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ కారణంగానే చాలామంది కార్యదర్శులు పనిష్మెంట్లకు గురి అవుతూ ఉన్నారు. ఈ కోవలోనే మండలంలోని మూడు గ్రామాల కార్యకర్తలు పనిష్మెంట్లకు గురి అయ్యారు. ప్రజలలో ఈ విషయాన్ని పూర్తిగా అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం యంత్రాంగం పనిష్మెంట్లను విధిస్తూ ఉందని తెలుస్తోంది. గ్రామాలలో చెత్త సేకరణ బాగా జరుగుతున్నప్పటికీ కాల్సు వ్యవహారం కారణంగా ఎంకిపెళ్లి సుబ్బి చావుకు వచ్చింది అన్నట్లుగా అధికారుల పరిస్థితి మారింది. పనిష్మెంట్ల వరకే అధికారులు సరిపుచ్చుతే వ్యవహారం బాగానే ఉంటుంది. మ్యూటేషన్ల వ్యవహారంపై ఐవిఆర్ఎస్ కాల్స్ ఇలా కారణంగా రాష్ట్రంలో కొంతమంది ఉద్యోగులు ఏకంగా సస్పెండ్ కు గురి కావడం బాధాకరమైన విషయం. చెత్త సేకరణలో 100 శాతం లక్ష్యాలు. బండి ఆత్మకూరు మండలంలో చెత్త సేకరణ విషయంలో పలు గ్రామపంచాయతీలు 100 శాతం లక్ష్యాన్ని సాధించాయి. కాకనూరు, సోమయాజుల పల్లె, వెంగళరెడ్డిపేట, జి లింగాపురం గ్రామ పంచాయతీలు 100 లక్ష్యాన్ని సాధించాయి. వీటితోపాటు చిన్న దేవలాపురం 87.5, కడమల కాలువ 80 శాతం, సంత జూటూరు 80 శాతం, నారాయణపురం 75 శాతం లక్ష్యాన్ని సాధించాయి. ఈ గ్రామాలలో ఐ వి ఆర్ యస్ కాలల్స్ విషయంలో ఒకటి నొక్కుడు బాగానే నొక్కినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఈ పంచాయతీలు సరియైన లక్ష్యానికి చేరుకున్నాయి.

## అన్నదాత సంక్షేమం మోదీ లక్ష్యం - బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ

**బద్వేల్ ఏప్రిల్ 10 (పల్లె వెలుగు )**



దేశంలోని రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి, నిరంతరం రైతు శ్రేయస్సు కోసం గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పనిచేస్తున్నారన్నారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు గాను ఎరువుల సబ్సిడీకి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఎరువుల సబ్సిడీ కోసం ₹41,534 కోట్ల భారీ నిధుల కేటాయింపు జరిగిందన్నారు . గత ఖరీఫ్ సీజన్ కంటే అదనంగా ₹4,317 కోట్లు కేటాయింపు చేయడం జరిగింది . అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు పెరిగినా ,మన రైతులపై భారం పడకుండా చూసే బాధ్యతాయుత ప్రభుత్వం ఎన్ డి ఏ ప్రభుత్వం అన్నారు . రైతులకు ఎలాంటి కొరత లేకుండా, సరసమైన ధరల్లో (డి ఏ పి ) మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

## జలధార కింద చేపట్టాల్సిన స్థలాలను గుర్తించాం -ఎంపిడిఓ నూర్జహాన్ బేగం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 10, పల్లె వెలుగు:**



ఆళ్లగడ్డ మండల పరిధిలోని పేరాయిపల్లె, గోపాలపురం గ్రామాలలో జలధార కింద నీటి నిల్వకోసం చేపట్టాల్సిన స్థలాలను గుర్తించామని ఎంపిడిఓ నూర్జహాన్ తెలిపారు. శుక్రవారం మండల తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి తో కలిసి మండల పరిధిలోని సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పెరాయిపల్లి, గోపాలపురం గ్రామాలలో నీటి సంరక్షణ కోసం కుంటలకు స్థలాలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో పేరాయిపల్లె పంచాయతీ కార్యదర్శి చాంద్ బీబీ, గోపాలపురం పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమారి, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎస్ ఐ హాస్పిటల్ ను ఇక్కడే కొనసాగించాలి







**ఈఎస్ఐ లబ్ధిదారులకు మెరుగైన వైద్యం అందించాలని సిఐటియు డిమాండ్**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణంలోని ఎస్ఐ హాస్పిటల్ దాదాపుగా 50 సంవత్సరముల నుండి కొనసాగుతున్నది. గతంలో ఇక్కడ ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్ రాయలసీమ జిల్లాల్లో వారందరూ వచ్చి చూపించుకునే విధంగా ఉండేది అయితే ఆదోని పట్టణంలో స్పిన్నింగ్ మిల్లులు మూతపడడం వల్ల తక్కువ కార్మికులు ఉన్నారని ఈఎస్ఐ హాస్పిటల్ ను ఇప్పుడు పది పడకల హాస్పిటల్ గా కొనసాగించడం జరుగుతున్నది. ఈఎస్ఐ హాస్పిటల్ ను మార్పు చేయకుండా ఇక్కడే కొనసాగించాలని కార్పొరేషన్ అధికారులకు మరియు ఎమ్మెల్సీ బీటీ నాయుడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్నా పీఎస్ గోపాల్. నాయకుల లక్ష్మన్న అజీం ఖాన్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రైవేట్ కాలేజీల్లో స్కూళ్లలో, మరియు ప్రభుత్వ రంగ సంస్థలైన మున్సిపాలిటీ వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ ఉన్నది.మరియు ఆదోని పట్టణంలో ఈ మధ్యకాలంలో చాలా షాపింగ్ మాల్ లో వచ్చాయి వీటిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఈఎస్ఐ వర్తిస్తుంది. ఇప్పుడు ఈఎస్ఐ సంబంధించిన లబ్ధిదారులు చాలామంది ఉన్నారు. ఇప్పుడు ఉన్న పది పడకల హాస్పిటల్ ను యధావిధిగా కొనసాగించి డాక్టర్లను ఏర్పాటు చేసి మరిగైన వైద్యం అందించాలని కోరుతున్నాము. అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ కర్నూలుకు తరలించడం మానుకోవాలని కోరుతున్నాము. కావున తమరు దయవుంచి ఈఎస్ఐ లబ్ధిదారులకు హాస్పిటల్ ని ఇక్కడే కొనసాగించే మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ ఎస్ ఐ హాస్పిటల్లో మార్పు చేస్తే పెద్ద ఎత్తున లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

# నీటి ఎద్దడిని అరికట్టేందుకు మరొక స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలి





**పట్టణ జనాభా కనుగుణంగా అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలి. ఆదోని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని పట్టణ జనాభాకు అనుగుణంగా మంచినీటి సమస్య పరిష్కారం కొరకు అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, పెండింగ్లో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలని, కూలడానికి సిద్ధంగా ఉన్న ప్రమాదకర పాత ఫ్లైఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు ప్రభుత్వమే ఉచిత సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదోని మునిసిపల్ ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, మరియు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మున్సిపల్ కమిషనర్ సిపిఎం పార్టీ బృందం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ తిప్పన్న నాయకులు వీరేష్, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వీరు మాట్లాడుతూ ఆదోని, పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో సుమారు 17 మండలాల ప్రజలు ఆదోని ప్రభుత్వ ఏరియా, స్త్రీల చిన్న పిల్లల ఆసుపత్రికి నిత్యం వస్తూ ఉంటారు. అలాంటి ఆసుపత్రి నందు అన్ని రకాల జబ్బులకు వైద్యులు, మెరుగైన వైద్య పరికరాలు లేకపోవడంతో పేద ప్రజలు అటు కర్నూలుకు వెళ్లలేక ఇక ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లకు వెళ్లలేక నరకయాతన పడుతున్నారని వారు తెలిపారు. కావున పట్టణంలో ప్రభుత్వం సిటి స్కానింగ్, ఎంఆర్ఐ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు, ఆదోని నడిబొడ్డున నిర్మిస్తున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు కేటాయించాలని వారు కోరారు, అదేవిధంగా రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన వారిని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లుగా తీసుకోవాలని వారు తెలిపారు, అలాగే ఆదోని పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలని వారు కోరారు, అదేవిధంగా పట్టణంలో రోజురోజుకీ విస్తరిస్తున్న నాన్ లేఅవుట్ వెంచర్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ తిమ్మగురుడు స్వామి జాతరకు అదనంగా బస్సులను నడపండి

**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 10**



గూడూరు పట్టణం లో ఏప్రిల్ 11వ తేదీన నుండి జరిగే శ్రీశ్రీశ్రీ తిమ్మగురుడు స్వామి జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కర్నూలు నుంచి గూడూరు కు ఎమ్మిగనూరు నుంచి గూడూరు కు ప్రత్యేక బస్సు సర్వీసులను నడపాలని ఏపీఎస్ఆర్టీసీ కర్నూలు రీజనల్ మేనేజర్ ఆర్ఎం కు వినతిపత్రం అందజేశారు.కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి సూచన మేరకు ఏప్రిల్ నెల 11వ తారీకు నుండి జరగబోవు శ్రీశ్రీశ్రీ తిమ్మ గురుడు స్వామి జాతర మహోత్సవములులకు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల రాకపోకల నిమిత్తము బస్సుల అంతరాయాలు కలగకుండా అదనపు బస్సులను కేటాయించాలని తెలుగుదేశం పార్టీ గూడూరు పట్టణ అధ్యక్షులు కె. రామాంజనేయులు,సింగిల్ విండో డైరెక్టర్ రేమాట వెంకటేష్,మాజీ కౌన్సిలర్లు కోడుమూరు షాషావలి,మల్లాపు బుడ్డంగలి, అలాగే తిమ్మగురుడు స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ గిరినాథ్ రెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎమ్ కు సమర్పించారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఆర్.ఎం, ప్రస్తుతం నడుస్తున్న సర్వీసులకు అదనంగా కొత్త బస్సు సర్వీసులను ఏర్పాటు చేసి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# న్యాయ శాఖ పటిష్టత కోసం చర్యలు





పబ్లిక్ లిటిగేషన్ పాలసీ- పై మంత్రి వర్గ ఉపసంఘం భేటి

**అమరావతి, ఏప్రిల్ 10 (పల్లె వెలుగు):**

రాష్ట్రంలో న్యాయ శాఖ పటిష్టత కోసం ప్రణాళికబద్ధ చర్యలు తీసుకునేందుకు కార్యాచరణ చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం (ఏపీ స్టేట్ పబ్లిక్ లిటిగేషన్ పాలసీ ) ను పరిశీలించడానికి ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం శుక్రవారం భేటీ అయింది. వెలగపూడి సచివాలయం లో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు న్యాయశాఖ ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చించారు. న్యాయ శాఖ లోతప్పనిసరి వ్యాజ్యాలను తగ్గించడం, సకాలంలో ప్రభావవంతమైన వివాద పరిష్కారాన్ని నిర్ధారించడం,పారదర్శకత, జవాబుదారీతనం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మంత్రివర్గ ఉప సంఘం ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా వ్యాజ్య విధానం పై పలు నిర్ణయాలను రూపొందించడంలో భాగంగా మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడారు. అనవసరమైన వ్యాజ్యాలను తగ్గించడానికి, కేసుల పరిష్కార వేగవంతానికి, పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, పరిపాలనా స్థాయిలో వివిధ పద్ధతులను సమీక్షించి మంత్రుల సంఘం సూచనలు చేస్తుందని మంత్రి తెలిపారు.ముందస్తు కేసు నిర్వహణ ద్వారా అప్పీళ్లను న్యాయంగా దాఖలు చేయడానికి, విధానపరమైన జాప్యాలను తొలగించడానికి చర్యలను కూడా మంత్రుల సంఘం సూచిస్తుందని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాన్ని సమీక్షించడం, ప్రోత్సహించడం,లోక్ అదాలత్‌లను సంస్థాగతీకరించడం తదితర అంశాలపై కూడా పూర్తి స్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యాయశాఖ ను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలలో ఇప్పటికే అమల్లో ఉన్న లిటిగేషన్ పాలసీని పరిశీలించి, అక్కడ చేపట్టిన చర్యలు, సంస్కరణలు, ఇతర అంశాలను కూలంకషంగా పరిశీలించి, మన రాష్ట్రంలో లిటిగేషన్ పాలసీని పటిష్టంగా అమలు చేయాలని మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఫరూక్, అనిత, సత్య కుమార్ లు సూచించారు. ఈ సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తిమ్మ గురుడు స్వామి తిరుణాల సందర్భంగా సీనియర్ విభాగము ఎద్దుల బండలాగుడు పోటీలు





**గూడూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10**

గూడూరు పట్టణంలో తిమ్మ గురుడు స్వామి తిరుణాల పురస్కరించుకొని గూడూరు కోట్ల టీం ఎంజీబీ యూత్ ఆధ్వర్యంలో సీనియర్ ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంజీబీ యూత్ తెలిపారు. ఈనెల 15వ తారీకు బుధవారం జరిగే బండలాగుడు పోటీల కరపత్రాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా కరపత్రాలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ శాసనసభ్యులు కోట్లు జయ సూర్యప్రకాశ్ రెడ్డి హాజరై పోటీలను ప్రారంభిస్తారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతి 55000. రెండవ బహుమతి 40000. మూడవ బహుమతి 30,000. నాలుగో బహుమతి 20,000. ఐదవ బహుమతి 10.000. ఆరో బహుమతి 5వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు బుధవారం ఉదయము ఏడు గంటల 30 నిమిషాలకు ప్రారంభం కానున్నాయి కావున నిర్ణీత సమయంలో ఎద్దుల యజమానులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో. మాజీ కేడీసీసీ డైరెక్టర్ రాజారెడ్డి. కర్నూలు తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్. మాజీ నీటి సంఘ అధ్యక్షులు చెట్టుకింద మద్దిలేటి. మాజీ వాల్మీకి వైస్ ప్రెసిడెంట్ సంఘాల మధు. చెట్టు కింద నారాయణ. రేవుల గోవిందు. విబి కిషోర్ వర్మ. బొౌ్ర రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న మహాత్ముల జయంతి పురస్కరించుకొని

ఆదోని జిల్లా సాధన 150వ రోజు సభను విజయవంతం చేయాలని జేపీసీ పిలుపు.

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోనిలో జనాభాకు తగ్గ వనరులు ఉన్నప్పటికీ వాటిని సరైన పద్ధతిలో వినియోగించకుండా రాజకీయ నాయకులు నిర్లక్ష్యం చేయడం వల్లే ప్రజలకి అందవలసినటువంటి ప్రభుత్వ సేవలు ఏవి కూడా సరైన పద్ధతిలో అందడం లేదు. అందువల్లే ఆదోని జిల్లా తోనే అభివృద్ధికి తోడ్పడుతుందని పరిపాలన వికేంద్రీకరణ వలన ప్రభుత్వ సేవలు సరైన పద్ధతులు అందుతాయని ఆదోని జిల్లా సాధన జేపీసీ కమిటీ నాయకులు తెలియజేస్తున్నారు. నిరుపేద ప్రజలు సామాన్య ప్రజలకు నిత్యం అవసరమైనటువంటి వైద్యం విద్యా ఉపాధి నీరు లాంటి ముఖ్యమైనటువంటి సేవలను కల్పించలేకపోవడం వల్లే ఆదోని ప్రాంతం అభివృద్ధి చెందలేదు. కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాలు ఆలూరు,ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ,ఆదోని 5 నియోజకవర్గలు కలిపి ఆదోని కేంద్రంగా జిల్లాని ప్రకటించాలని 146వ రోజు రిలే నిరాహార దీక్ష విజయవంతంగా కొనసాగింది.146వ రోజు రిలే నిరాహార దీక్షలో బండారి హనుమంతు, పగడాల కోదండ, రామాంజనేయులు, పి కుమార్, రామకృష్ణ కూర్చుని ఆదోని జిల్లా ఉద్యమానికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వైపి నాగరాజు, దాసరి గోవిందు, మాట్లాడుతూ ఏప్రిల్ 14న ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో 150వ




రోజు భారీ బహిరంగ సభతో ఆదోని ప్రాంతంలో పెద్ద ఎత్తున అట్టుడికి పోయేలా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.146వ రోజు రిలే నిరాహార దీక్ష, కార్యక్రమంలో జేఏసీ, గుమ్మల బాలస్వామి, ప్రకాష్, పి ఎస్ వీరేష్, రాజు, వీరభద్ర స్వామి, సుభాష్ చంద్రబోస్, సుజ్ఞానమ్మ, కాంతరాజు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**బేతంచెర్ల పల్లె వెలుగు (ఏప్రిల్ 10 ):--**

బేతంచెర్ల పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి చలంరెడ్డి కీ కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడుకల్లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు చలం రెడ్డికి కేకు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీల బలోపేతానికి కృషి చేస్తా

బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బత్తిని కుబేర్నాథ్.

**ఆదోని (పల్లె వెలుగు):**



జాతీయ బీసీ సంఘం కార్యదర్శిగా ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బత్తిని కుబేర్‌నాథ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్. కృష్ణయ్య గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన కుబేర్‌నాథ్ మాట్లాడుతూ బీసీ వర్గాల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఎంపీటీసీ, జడ్పీటీసీ సీట్ల కేటాయింపులో న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీలను చైతన్యపరుస్తూ సంఘటితంగా ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. అరుణ్ కుమార్‌లకు కుబేర్‌నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీలు రాజకీయంగా, సామాజికంగా బలపడే దిశగా తన పూర్తి శక్తిని వినియోగిస్తానని హామీ ఇచ్చారు.

# బండి ఆత్మకూరులో పిడి సూర్య నారాయణ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10:**

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ శుక్రవారం బండి ఆత్మకూరులో పర్యటించారు. రెండు రోజుల క్రితమే ఏ కోడూరు వెంగల రెడ్డి పేట గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించిన పీడీ, తిరిగి మరోసారి బండి ఆత్మకూరులో పర్యటించారు. గ్రామపంచాయతీలో జలధర జలహారతి కార్యక్రమం నందు చేపట్టబోయే పనులను ఇంజనీరింగ్ అసిస్టెంట్ మొబైల్ యాప్ లో ఏ విధంగా క్యాప్చర్ చేయాలి అన్న విషయాలను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను మేటు ఏ విధంగా ఎన్ ఎం ఎస్ అటెండెన్స్ పంపిస్తున్నారు అన్న విషయాలను కూడా పిడి వాకప్ చేశారు. శ్రామికులకు వేతనాలు సక్రమంగా పడుతున్నాయా అనే విషయాలను గురించి కూడా ఆయన శ్రామికులతో విచారించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గాయత్రి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వసుధారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ చైతన్య ఉపాధిహామీ ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి



**బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి (ఏప్రిల్ 10 ):--**

బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో పర్యటించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గారి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి గారు ముందుగా హనుమాన్ నగర్ కాలనీ వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి గారికీ ఘన స్వాగతం పలికారు అనంతరం కాలనీ లోని వైఎస్ఆర్సిపి నాయకులు వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరించారు ధైర్యంగా ఉండాలని ఏమన్నా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు.బుగ్గన అర్జున్ రెడ్డి వెంట ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తుజావలి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, మాజీమాజీపబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, వైసిపి నాయకులు పిక్కిలి మనోహర్ నాయుడు, నిరంజన్, తిమ్మరాజు, లక్ష్మీకాంతరెడ్డి, కమల్, యేసయ్య, రామశేఖర్, నరేష్, చింటూ, రాయుడు, గోపాల్, సురేంద్ర నాయుడు, కేశవ నాయుడు, మంగలి శ్రీనివాసులు, సంజీవుడు, అనిల్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో నేటి నుండి తిమ్మగురుడు స్వామి తిరునాల



**గూడూరు పల్లెవెలుగు ఏప్రిల్ 10**



గూడూరులో వెలసిన శ్రీశ్రీశ్రీ తిమ్మగురుడు స్వామి తిరునాల ఉత్సవాలు నేటి నుండి 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవదాయ శాఖాధికారులు,గ్రామ స్తులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సిబ్బంది తెలిపారు జిల్లాలో జరిగే అతి పెద్ద జాతరలలో ఒకటైన తిమ్మగురుడు స్వామి తిరునాల ఉత్సవాల్లో భాగంగా ఈనెల 11న ప్రభోత్సవం,12న ప్రారంభ రథోత్సవం,13న సంపూర్ణ రథోత్సవం,14న గరుడోత్సవం, పల్లకీసేవ,15న పారువేట,16న వసంతోత్సవ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు శ్రీశ్రీశ్రీ తిమ్మ గురుడుస్వామివారి తిరునాల ఉత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే గాక, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివస్తారు. ఆరు రోజుల పాటు సాగే జాతరలో ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించి ఎద్దులు, వ్యవసాయ సామాగ్రిని కొను గోలు చేసేందుకు భారీగా రైతులు తరలివస్తారు.

## రాంకోపై పోరాటం తీవ్రం చేస్తాం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




రాంకో సిమెంట్ యాజమాన్యం రైతులకు అన్యాయం చేస్తే సహించబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరించారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న చేపట్టాల్సిన రాంకో ముట్టడి కార్యక్రమాన్ని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హామీ మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. 11న మంత్రి తో చర్చలు జరగనున్నాయని, రైతులకు న్యాయం జరగకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఫ్యాక్టరీ స్థాపన సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని, కాలుష్యంతో పంటలు దెబ్బతిన్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించండి










**తరచూ నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోండి. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించండి.**

**కేసుల చేదనలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 36 మందిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేత.**

**జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా(రివ్యూ) నిర్వహించి నేరనియంత్రణకు,పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థులను గుర్తించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని( సుధర్శన్, గాండీవ,జజు×=,జతీఙ–ఝఎ)మొదలగు వాటిని ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో గౌరవప్రదంగా మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయండి అని తెలిపారు. కేసుల దర్యాప్తు, పరిష్కారం,ప్రాపర్టీ నేరాలలో ముద్దాయిల అరెస్ట్, బందోబస్తు విధులు మొదలగు వాటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 36 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు.మహిళల భద్రత,సైబర్ క్రైమ్,శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు.వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అలవాటు పడిన నేరస్తుల కదలికలపై నిఘా ఉంచండి. మరియు ప్రాపర్టీ నేరాలు చేసిన వారిపై అవసరమైతే షీట్స్ ఓపెన్ చెయ్యండి. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా మరియు బౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే రోడ్డు రవాణా సంస్థ,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలి. మహిళలు భద్రత కొరకు వారు ఎక్కువగా సంచరించు ప్రదేశాలలో ప్రత్యేక దృష్టి ఉంచి పెట్రోలింగ్ పెంచడంతో పాటు నిఘా కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు పాత సీసీ కెమెరాలపై నిరంతర పర్యవేక్షణ ఉంచండి. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఆల్ఫోన్స్ ఐపీఎస్, రామంజి నాయక్ , శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## స్నేహ పుష్పాన్ని పెంచుదాం -మైత్రి పరిమళాలు పంచుదాం

**పల్లె వెలుగు:**

స్నేహం మనిషికి ఒక వరం మార్కెట్లో కొంటె దొరకనిది మనుసుల మమతలకలయిక భంధం స్నేహంస్నేహాని కన్న మిన్న లోకాన ఏదీ ఉండదు.నిజాయితీ అనే నేలలోనమ్మకం అనే విత్తనాన్నీ నాటుదాం స్నేహ పుష్పాన్ని పెంచుదాం.కష్టాలెన్ని ఎదురైన తోడుగానిలిచి ఓర్పు అనే ఎరువును వేద్దాం.స్నేహ వృక్షాన్ని పెంచుదాం సంక్షోభ సమయాన చేదోడుగా నిలిచి సహనమనే రక్షణ కవచం తొడిగేది స్నేహం.మది అనే మట్టిలోప్రేమ మమత అవగాహన ఆర్ధతలను విత్తుదాం.నిజాయితీ నీటితో నిత్యం తడుపుదాంఅసూయ తుపాను.అడ్డువచ్చినా ఓర్పు అనే వేళ్ళతో నిలబడుదాంహద్దులు లేని స్వేచ్ఛా వనంలో ప్రేమను పంచే తుమ్మెదలం అవుదాంద్వేషపు గాలులకు వాడిపోక ప్రేమతో ప్రతిరోజు కాపాడుకుందాం.హృదయ క్షేత్రన నిష్కల్మష భావనతోఅచంచల విశ్వాసాన్ని భీజంగా నాటుదాంహృదయమనే పచ్చని తోటలో నమ్మకం అనే విత్తనం నాటుదాం.ఆప్యాయత అనే అమృతం పోసి కన్నీరు తుడిచే ధైర్యం అనే అండను ఇద్దాం.భద్రతకు భరోసగా నిలుద్దాం.వైరుధ్యాల పోరలను పటాపంచలు చేసిసమభావపు పరిమళాన్నిదశ దిశలా వ్యాపింప చేద్దాం.జగమంతా స్నేహ పుష్పాన్ని పెంచుదాం.మైత్రి పరిమళాన్ని పంచుదాంకుల మతాల భేదాలు మరిచిమానవత్వాన్ని పరిమళింప చేద్దాం.ద్వేషపు తుపానుకు తలవంచకప్రేమ అనే ప్రాణవాయువుతోస్నేహానికి జీవం పొద్దాం.ఎల్లలు ఎరుగని స్నేహంతో దేశాల మధ్య శాంతిసంహార్ధత



సౌభ్రాతృత్వ పరివ్యాప్తితో మైత్రి పరిమళాన్నిదశ దిశలా వ్యాపింప చేద్దాం.స్నేహం ఒక తీపి జ్ఞాపకం.అది ఎప్పటికీ మరిచిపోలేం స్నేహం మన ఆనందాన్ని రెట్టింపు చేస్తుంది.దుఃఖాన్ని పంచుకొని సంతోషాన్ని పెంచి బాధను తగ్గిస్తుంది.కష్టాల్లో తోడుండి కన్నీళ్లు తుడిచే స్నేహితుడు వంద బంధుత్వాల కంటె మిన్న.మాతృ దేవోభవ పితృ దేవోభవ ఆచార్యదేవోభవతో పాటు మిత్రు దేవోభవను స్మరించాలి.స్నేహాన్ని పంచాలిస్నేహాని కన్న మిన్న లోకానలేదురా కడదాక నీడలాగ నిను వీడి పోదురా.నీ గుండెల్లో పూచేటిది నీ శ్వాసగా నిలిచేదిఈ స్నేహమొకటేనురాఅన్న ప్రాణస్నేహితుల చిత్రగీత రచయిత భువనచంద్ర వాక్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి.స్నేహమే మన శాశ్వతం స్నేహమే మన జీవితం స్నేహమే మనకున్నది స్నేహమే మన పెన్నిధి స్నేహశీలత సమాజజీవనశైలి కావాలిమైత్రి పరిమళాన్ని పరివ్యాప్తి చేస్తూ వికసిత భారత్ లక్ష్య సాధనకు మైత్రి పరిమళాలతోసుస్థిర ప్రగతికి పురోగతికి పాటుపడుదాం.మానవ మనుగడ సాదిద్దాం.నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్ మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్.

## మౌలాలి డివిజన్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**మల్కాజిగిరి ఏప్రిల్ 10 పల్లె వెలుగు**



మల్కాజ్‌గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మౌలాలి డివిజన్‌లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మౌలాలి డివిజన్‌లోని ప్రగతి నగర్‌లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే లక్ష్మీ నగర్‌లో రూ.9 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులు మరియు అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ పాల్గొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం పలువురు మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి మనోధైర్యం కల్పించారు.మౌలాలి డివిజన్ భరత్ నగర్‌కు చెందిన కారింగుల రాణి గౌడ్ భర్త వెంకటేష్ గౌడ్ మరణంపై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈస్ట్ మారుతి నగర్‌కు చెందిన భాగ్యానంద్ రావు తల్లి కళావతి మరణంపై, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్‌కు చెందిన ప్రభాకర్ రెడ్డి తండ్రి నరసింహ రెడ్డి (నరసింహానంద స్వామి) మరణంపై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఏకే మురుగేష్, చిన్న యాదవ్, శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, ఉస్మాన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, మారుతి ప్రసాద్, మారేడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేష్, జోగు శీను, దినేష్, నవాబు, సాయికిరణ్, హబీబ్, గణేష్, మురళి నాయుడు, హరీష్ రెడ్డి, నర్సింగరావు, ఫరీద్, సురేష్, బాలకృష్ణ, పేపర్ శీను, బంగారు మల్లేష్, అరుణ్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# వేణు కళ్యాణ్ చే రేపటి పౌరుల నిర్మాణం సంచలనాత్మకమైన కార్యక్రమం











పల్లె వెలుగు నంద్యాల రూరల్.

భారతదేశ ప్రముఖ వక్త మరియు వ్యాపార సామ్రాజ్య దిగ్గజ వేణు కళ్యాణ్ మెచ్చిన బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్ స్థానిక నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో ఏప్రిల్ 9వ తేదిన అనగా గురువారం రోజున ప్రముఖ వక్త వ్యాపార దిగ్గజ అయిన వేణు కళ్యాణ్ చే రేపటి పౌరుల నిర్మాణం అనే సంచలనాత్ పథంలో కార్యక్రమమును విజయపథంతో జరుపుకోవడం జరిగినది. రాయలసీమలోనే మొట్టమొదటి సారిగా ఇటువంటి అత్యద్భుతమైన శక్తివంత మైన కార్యక్రమాన్ని నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసి, ప్రముఖ వక్త. శ్రీ వేణు కళ్యాణ్ చే అభినందించబడిన, ప్రశంసించబడిన ఏకైక పాఠశాల బాల అకాడమీ రవీంద్ర హై స్కూల్. ఈ కార్యక్రమానికి బాల అకాడమీ పాఠశాల ఫౌండర్ కొండయ్య , డైరెక్టర్ ఎం జి వి. రవీంద్రనాథ్ , కరస్పాండెంట్ మాధవీలత మేడమ్ మరియు ప్రముఖ సీనియర్ న్యాయవాది రామచంద్రరావు , రవి కిండర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం , డాక్టర్ నర్మదా మేడమ్ , డాక్టర్ మాధవీ మేడమ్ , డాక్టర్ వసుంధర మేడమ్ , డాక్టర్ సౌజన్య మేడమ్ ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ రేపటి పౌరుల నిర్మాణంనకు పాఠశాల విద్యార్థులకు, పాఠశాల తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు అవసరమైన అనేక వినుత్నమైన విషయలను తెలుసుకోవడానికి శ్రీ వేణు కళ్యాణ్ చే మూడు సెక్షన్ లుగా ప్రత్యేకమైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడము జరిగినది అని తెలియజేశారు. 1.ఈ కార్యక్రమపు మొదటి సెక్షన్ పాఠశాల విద్యార్థులకు జరగడం జరిగినది. ఈ సెక్షన్ లో శ్రీ వేణు కళ్యాణ్ క్రమశిక్షన్ మరియు ఏకాగ్రత మహోన్నత లక్ష్యాలు మరియు నాయకత్వం తల్లిదండ్రులు మరియు గురువుల పట్ల గౌరవం ఆత్మ విశ్వాసం మరియు పిల్లల నూతనమైన ఉత్సాహవంతమైన, చైతన్య వంతమైన విషయాలను పిల్లలకు అర్థమయ్యేలా చక్కగా వివరించారు. 2.ఈ కార్యక్రమపు రెండవ సెక్షన్ పాఠశాల తల్లిదండ్రులకు జరగడం జరిగినది ఈ సెక్షన్ లో వేణు కళ్యాణ్ గారు రేపటి పౌరుల నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర, సెల్ఫోన్ వాడకం - వాటి దుష్పరిణాములు నేటి పిల్లలను ఎలా అర్థము చేసుకోవాలి సాధారణ పెంపకములోని పొరపాట్లలను నివారించడానికి - పరిష్కార మార్గాలు బద్యతయుతమైన, క్రమశిక్షణ కలిగిన పిల్లలుగా ఎలా తిర్చిదిద్దాల్లో మొదలైన అంశాల గురించి తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా, ఆసక్తితో అశేశాజన ప్రవాహంగా పాఠశాల క్యాంపస్ నుండి 90% పైగా తల్లిదండ్రులు ఈ కార్యక్రమములో పాల్గొని ఎన్నో ఆసక్తికరమైన విషయాలను తెలుసుకొని ఇలాంటి మోటివేషియాల్ కార్యక్రమమును ఏర్పాటు చేసి, తమ సందేహాలను నివృత్తి చేసినందకు పాఠశాల యాజమాన్యమునకు ప్రతి ఒక్కరు ప్రత్యేక మైన అభినందనీయులు తెలియజేశారు. ఈ కార్యక్రమపు మూడవ సెక్షన్ పాఠశాల ఉపాధ్యాయులకు జరగడం జరిగినది ఈ సెక్షన్ వేణు కళ్యాణ్ రేపటి పౌరుల నిర్మాణానికి ఉపాధ్యాయుల ప్రాభవం చాలా కీలకము అని తెలియజేశారు. విద్యార్థులకు చైతన్య మరియు ఉత్సాహ వంతమైన స్పూర్తిని మరియు ప్రేరణను ఇవ్వడం గురించి తెలియజేశారు. లక్ష్యం మరియు విలువలుతో కూడిన ప్రతిభావంతమైన బోధనను ఎలా బోధించాలో వివరించారు. చివరిగా జీవితాలను తిర్చుదిద్దె ఉపాధ్యాయుడిగా ఎలా ఎదగాలో తెలియ జేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## కొత్త సిమెంట్ రోడ్డు పై కమిషనర్ తనిఖీ



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోఈ ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్డు పనులను శు క్రవారం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న పరిశీలించారు. రోడ్డు నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, డ్రైనేజీ సదుపాయాలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వీధి వెంబడి నివసిస్తున్న ప్రజలతో కమిషనర్ మాట్లాడారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సమయానికి వచ్చి తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరిస్తున్నారా, తాగునీటి సరఫరా సమయానికి జరుగుతోందా, ఇతర మౌలిక వసతులపై ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కొన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణలో ఆలస్యం జరుగుతోందని, నీటి సరఫరా సమయాల్లో మార్పులు ఉన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకురాగా, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పట్టణంలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. కొత్తగా వేసిన సిమెంట్ రోడ్లు దీర్ఘకాలం ఉపయోగపడేలా నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఈలు. ఏఇలు మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లపై కమిషనర్ తనిఖీ




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని అన్న క్యాంటీన్లను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా క్యాంటీన్లలో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ ప్రకారం వంటకాలు అందిస్తున్నారా లేదా అనే అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. భోజనంలో నాణ్యతకు ఏమాత్రం లోటు ఉండకూడదని, ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ప్రాధాన్యంగా చూడాలని సూచించారు. క్యాంటీన్లలో మెనూ ప్రకారం ఆహారం అందించడంతో పాటు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. భోజనం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకాలంలో సేవలు అందించాలని పేర్కొన్నారు. అలాగే క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, శానిటేషన్పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల నుంచి ఫీడ్బ్యాక్ సేకరించి, సేవల్లో మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా లోపాలు గమనించినట్లయితే వెంటనే సరిదిద్దాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి వేగం ఉపాధి అవకాశాల విస్తరణకు కలెక్టర్ పిలుపు

**రెన్యూవబుల్ ప్రాజెక్టులపై సమీక్ష భూసేకరణ సమస్యల పరిష్కారానికి చర్యలు. జిల్లాలో పరిశ్రమల వాటా పెంపుపై దృష్టి స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు. పారదర్శక భూమి కేటాయింపులు సింగిల్ డెస్క్ విధానానికి ప్రాధాన్యం. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వివిధ ప్రాజెక్టుల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిపాలనా మరియు స్థానిక సమస్యలపై సమీక్ష చేపట్టారు. సోలార్, విండ్, సీబీజీ, బిఇఎస్ఎస్ వంటి మొత్తం 17 ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు ప్రాజెక్టుల కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. కి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభాలో 78 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని తెలిపారు. పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లా జిడిపిలో పారిశ్రామిక రంగం వాటా కేవలం 19 శాతం మాత్రమే ఉండగా, వ్యవసాయం 42 శాతం, సేవా రంగం 39 శాతం వాటాను కలిగి ఉన్నాయని వివరించారు. ప్రత్యేకంగా సెకి ( ఎస్ ఈ కే ఐ) ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్షిస్తూ, కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామంలో ఇప్పటికే 38.10 ఎకరాల భూమి కేటాయించగా, అదనంగా అవసరమైన 9.20 ఎకరాల్లో 6.32 ఎకరాలకు సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన భూమికి సంబంధించి తహశీల్దార్ కార్యాలయం నుండి ఎలియనేషన్ లెటర్ను త్వరితగతిన పొందాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల భాగంగా గ్రీన్కో సంస్థ కటికవానికుంట ప్రాంతంలో సుమారు 4,118 ఎకరాల భూమిని కోరగా, భూమి లభ్యతపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆర్డీఓను ఆదేశించారు. అదేవిధంగా ఏపీ జెన్కోకు అవసరమైన రహదారి సౌకర్యం కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అవసరాల కోసం దాదాపు 6,000 ఎకరాల భూమి అవసరమని అంచనా వేయగా, ప్రస్తుతం సుమారు 5,800 ఎకరాలు అవసరమని గుర్తించారు. గోరుగట్ల, తట్టెకొండపల్లి, చెన్నకేశవపల్లి ప్రాంతాల్లో సుమారు 7,500 ఎకరాల భూమిని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ భూములు ప్రభుత్వమా, అసైన్డ్ భూములా అన్న విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. భూమి కేటాయింపుల ప్రక్రియలో పారదర్శకతను పాటిస్తూ, ఒక వారంలో ఫిజిబిలిటీ రిపోర్ట్, తదుపరి వారంలో ప్రతిపాదనలు సమర్పించి మొత్తం ప్రక్రియను 15 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. రీ-సర్వేలో 5 శాతం వరకు వ్యత్యాసాలను అనుమతిస్తూ, అంతకంటే ఎక్కువ ఉంటే కేసు వారీగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ శాఖ నుంచి క్లియరెన్స్ తీసుకోవాలని సూచించారు. భూమి మార్పిడి ప్రక్రియలో సింగిల్ డెస్క్ విధానాన్ని అనుసరించాలని, దేవదాయ శాఖ భూములకు సంబంధించిన వివరాలను కూడా కమిషనర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. ఏ పి ఐ ఐ ఏ భూమి సమస్యలను జోనల్ స్థాయిలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అలాగే రీ-సర్వే రికార్డులు మరియు పాత రికార్డుల మధ్య వ్యత్యాసాలను సరిచేసి వెబ్ల్యాండ్ 2.0లో నవీకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఏ ఎం పి ఎన్ హెచ్ ప్రాజెక్ట్ కింద 1,360 ఎకరాల భూమిలో 507 ఎకరాల రిజిస్ట్రేషన్ పూర్తైందని, మిగిలిన 850 ఎకరాలు త్వరలో పూర్తవనున్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్లో ఉన్న మ్యూటేషన్లను రెండు రోజుల్లో పూర్తి చేసి, నెడ్క్యాప్ పేరుమీద నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇద్దంపల్లి, అమడగుంట్ల గ్రామాల్లో మ్యూటేషన్లు పెండింగ్లో ఉండగా, వెబ్ల్యాండ్ 2.0లో సాంకేతిక సమస్యల కారణంగా సుమారు 30 ఎకరాల ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలిపారు. మొత్తం 9,645 ఎకరాల భూమిని హ్యాండోవర్ చేయగా, అందులో 70 శాతం భూమికి హద్దులు నిర్ణయించినట్లు వెల్లడించారు. భూమి సర్వేలు, బౌండరీల నిర్ధారణ, 580 ఎకరాల భూమి అప్పగింతలో ఉన్న జాప్యం, ఎలక్ట్రికల్ లైన్ల సమన్వయం, పనికిరాని భూముల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎర్రగుడి ప్రాంతంలో కోఆర్డినేట్ల వ్యత్యాసాలను సరిచేసి సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన భూమి కేటాయింపులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి పెట్టుబడులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## నల్లమల అడవిలో ఎగిసిపడుతున్న మంటలు



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం బసాపురం సమీపంలోని నల్లమల్ల అడవి ప్రాంతంలో మంటలు ఎగిసి పడుతున్నాయి. శుక్రవారం రాత్రి రైల్వే ట్రాక్ సమీపంలోని మహానంది తిప్ప నల్లమల్ల అడవి వద్ద మంటలు ఎగిసిపడుతూ అడవి తగలబడిపోతుంది. ఈ మంటల వల్ల అడవిలో నివసించే వన్యప్రాణుల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు.అటవి శాఖ అధికారులు స్పందించి మంటలను అదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల పై మోడీ స్పందించాలి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**సూర్యాపేట ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**

ఇరాన్ పై సామ్రాజ్యవాద అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న క్రూరమైన దాడులు, యుద్ధాన్ని ఆపివేయాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాల పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనం విడాలని డిమాండ్ చేశారు. ఇరాన్ పై సామ్రాజ్యవాద అమెరికా, ఇజ్రాయిల్ చేసిన దాడులపై స్పందించకుండా రాజ్యాంగ విలువలను కాల రాస్తున్నారని అన్నారు. వలస వాద సామ్రాజ్యవాద దాడులను వ్యతిరేకిస్తున్నామని ధైర్యంగా చెప్పలేని మోడీ ప్రభుత్వానికి దేశ సార్వభౌమత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. యుద్ధం వల్ల ఆయిల్ సంక్షోభం పెరగడం మూలంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగటం వల్ల సామాన్య ప్రజలపై తీవ్రమైన ప్రభావం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లు, మత మార్పిడి అంశంపై ఇచ్చిన తాజా తీర్పు సరే అంది కాదన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందన్నారు. రిజర్వేషన్లు మతంతో అనుసంధానం చేయడం పూర్తిగా అభ్యంతరం అన్నారు. గౌరవ న్యాయస్థానం ఈ తీర్పును వెంటనే రివ్యూ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి, మతానికి, రిజర్వేషన్ కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొనలని కోరారు. రిజర్వేషన్లు ఎందుకు వచ్చాయో గుర్తు చేసుకోవాలన్నారు. దశాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, సామాజిక వివక్ష, ఆర్థిక, విద్య, వెనకపాటు తనం నుండి బయటపడేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కు రిజర్వేషన్ కల్పించిందన్నారు. ఇవి మతానికి సంబంధించినవి కాదని ఇవి సామాజిక న్యాయం సాధించడానికి తీసుకున్న చారిత్రాత్మిక చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000, రైతులకు ఏడాదికి 15000, మహిళలకు 2500, ఎస్సీ ఎస్టీలకు 12 లక్షలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పన వంటి అనేక హామీలు నేటికీ నెరవేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయని రేవంత్ రెడ్డి కేరళలో మాత్రం అన్ని హామీలను అమలు చేశామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. కేరళలో రేవంత్ చేస్తున్న బోగస్ ప్రచారాన్ని ఖండిస్తున్నామని తక్షణమే రేవంత్ ఆ వ్యాఖ్యలను కాంగ్రెస్ మానుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలతో కాంగ్రెస్ బలపరచుకోవాలని చూస్తున్నారని అ వాస్తవాలను ప్రజలు నమ్మరని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుడా లో 320 ఎకరాల భూమిని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆక్రమించారని ప్రచారం జరుగుతుందని ఈ విషయంపై సెట్టింగ్ జరిగితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పిట్టల దొరల వ్యవహరిస్తున్న ట్రంప్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిట్టలదొరలా వ్యవహరిస్తూ అపరిచితుడుగా మారిపోతున్నాడని ఎద్దేవ చేశారు. పూటకొక మాట చెబుతూ యుద్ధోన్మాదం కి పాల్పడుతున్నారని అన్నారు. అమెరికా దేశవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు యుద్ధం కొనసాగుతుంటే తమ దోపిడీని, ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని అనేక సోషలిస్టు దేశాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. మానవ మానవాళిని చంపవద్దు మనుషులు అభివృద్ధి కావాలి అని సోషలిస్టు దేశాలు కోరుకుంటున్నాయన్నారు. రైతాంగం ఆరు కాలం పండించిన పంట ఐకెపి




కేంద్రాలకు, మిల్లులకు తరలిస్తే మద్దతు ధర కరువైందన్నారు. తేమ, బెరుకులు సాకుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతాంగానికి రైతు డిక్లరేషన్ లో చెప్పినవన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజలు వారికి డెడ్లైన్ నిర్ణయిస్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు. అవాస్తవాలతో కాంగ్రెస్ బలపరచుకోవాలని చూస్తున్నారని అ వాస్తవాలను ప్రజలు నమ్మరని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుడా లో 320 ఎకరాల భూమిని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆక్రమించారని ప్రచారం జరుగుతుందని ఈ విషయంపై సెట్టింగ్ జరిగితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పిట్టల దొరల వ్యవహరిస్తున్న ట్రంప్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిట్టలదొరలా వ్యవహరిస్తూ అపరిచితుడుగా మారిపోతున్నాడని ఎద్దేవ చేశారు. పూటకొక మాట చెబుతూ యుద్ధోన్మాదం కి పాల్పడుతున్నారని అన్నారు. అమెరికా దేశవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు యుద్ధం కొనసాగుతుంటే తమ దోపిడీని, ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని అనేక సోషలిస్టు దేశాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. మానవ మానవాళిని చంపవద్దు మనుషులు అభివృద్ధి కావాలి అని సోషలిస్టు దేశాలు కోరుకుంటున్నాయన్నారు. రైతాంగం ఆరు కాలం పండించిన పంట ఐకెపి కేంద్రాలకు, మిల్లులకు తరలిస్తే మద్దతు ధర కరువైందన్నారు. తేమ, బెరుకులు సాకుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతాంగానికి రైతు డిక్లరేషన్ లో చెప్పినవన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజలు వారికి డెడ్లైన్ నిర్ణయిస్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.అవాస్తవాలతో కాంగ్రెస్ బలపరచుకోవాలని చూస్తున్నారని అ వాస్తవాలను ప్రజలు నమ్మరని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుడా లో 320 ఎకరాల భూమిని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆక్రమించారని ప్రచారం జరుగుతుందని ఈ విషయంపై సెట్టింగ్ జరిగితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పిట్టల దొరల వ్యవహరిస్తున్న ట్రంప్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిట్టలదొరలా వ్యవహరిస్తూ అపరిచితుడుగా మారిపోతున్నాడని ఎద్దేవ చేశారు. పూటకొక మాట చెబుతూ యుద్ధోన్మాదం కి పాల్పడుతున్నారని అన్నారు. అమెరికా దేశవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు యుద్ధం కొనసాగుతుంటే తమ దోపిడీని, ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని అనేక సోషలిస్టు దేశాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. మానవ మానవాళిని చంపవద్దు మనుషులు అభివృద్ధి కావాలి అని సోషలిస్టు దేశాలు కోరుకుంటున్నాయన్నారు. రైతాంగం ఆరు కాలం పండించిన పంట ఐకెపి కేంద్రాలకు, మిల్లులకు తరలిస్తే మద్దతు ధర కరువైందన్నారు. తేమ, బెరుకులు సాకుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతాంగానికి రైతు డిక్లరేషన్ లో చెప్పినవన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజలు వారికి డెడ్లైన్ నిర్ణయిస్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.అవాస్తవాలతో కాంగ్రెస్ బలపరచుకోవాలని చూస్తున్నారని అ వాస్తవాలను ప్రజలు నమ్మరని అన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రంగారెడ్డి జిల్లా నాదర్ గుడా లో 320 ఎకరాల భూమిని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆక్రమించారని ప్రచారం జరుగుతుందని ఈ విషయంపై సెట్టింగ్ జరిగితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వాస్తవాలను వెలికి తీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో రెండు రోజులుగా విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్నారని వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పిట్టల దొరల వ్యవహరిస్తున్న ట్రంప్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పిట్టలదొరలా వ్యవహరిస్తూ అపరిచితుడుగా మారిపోతున్నాడని ఎద్దేవ చేశారు. పూటకొక మాట చెబుతూ యుద్ధోన్మాదం కి పాల్పడుతున్నారని అన్నారు. అమెరికా దేశవ్యాప్తంగా కూడా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులు, సామ్రాజ్యవాదులు యుద్ధం కొనసాగుతుంటే తమ దోపిడీని, ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. యుద్ధం వద్దు శాంతి కావాలి అని అనేక సోషలిస్టు దేశాలు డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. మానవ మానవాళిని చంపవద్దు మనుషులు అభివృద్ధి కావాలి అని సోషలిస్టు దేశాలు కోరుకుంటున్నాయన్నారు. రైతాంగం ఆరు కాలం పండించిన పంట ఐకెపి కేంద్రాలకు, మిల్లులకు తరలిస్తే మద్దతు ధర కరువైందన్నారు. తేమ, బెరుకులు సాకుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రైతాంగానికి రైతు డిక్లరేషన్ లో చెప్పినవన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ప్రజలు వారికి డెడ్లైన్ నిర్ణయిస్తారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పారేపల్లి శేఖర్ రావు, నాగారపు పాండు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ వీక్' కార్యక్రమం విజయవంతం చేద్దాం: ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10**




రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న "అరైవ్ అలైవ్ వీక్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పిలుపునిచ్చారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరమని ఎస్పీ తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 89 మంది సభ్యులతో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ టీచర్లు, వైద్యులు, ఆశా/అంగన్‌వాడీ సిబ్బంది, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులను సభ్యులుగా చేర్చి, కనీసం ముగ్గురు మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. రోడ్డు భద్రతపై ప్రమాణ స్వీకారం నిర్వహించి, గుంతలు పూడ్చడం, ఓపెన్ వెల్స్ మూసివేయడం, పొదలు తొలగించడం వంటి చర్యలు చేపడతారు. అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయనున్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్లను గుర్తించి జీబ్రా క్రాసింగ్‌లు, లేన్ మార్కింగ్‌లు పునరుద్ధరిస్తారు. బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపడతారు.విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, సురక్షిత రోడ్డు దాటే విధానంపై ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్కూల్ ప్రాంగణాల్లో వార్నింగ్ బోర్డులు ఏర్పాటు చేసి హ్యూమన్ చైన్ కార్యక్రమాలు చేపడతారు. పిల్లల ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారు.(సోషల్ మీడియా ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపడతారు. డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలు తనిఖీ చేసి ఆటో రిక్షాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. ఓవర్లోడింగ్, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటారు.రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర స్పందనపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. పోలీస్, అంబులెన్స్ సిబ్బంది, వాలంటీర్లకు ఫస్ట్ ఎయిడ్, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తారు.ట్రాఫిక్ ఉల్లంఘన దారులకు జరిమానాల బదులు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. స్కూల్ బస్సుల భద్రత తనిఖీలు చేసి, స్కూల్ జోన్‌లలో జీబ్రా క్రాసింగ్‌లు, సూచికలు ఏర్పాటు చేస్తారు. "స్లో డౌన్ స్కూల్ జోన్" వంటి హెచ్చరికల ద్వారా విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. "స్పీడ్ తగ్గించు జీవితం కాపాడు", "జాగ్రత్తగా నడపు సురక్షితంగా చేరుకో" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## పేదలకు గొప్పవరం సీ ఎంఆర్ ఎఫ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. మల్లేశం గౌడ్

**మెదక్ కొల్చారం ఏప్రిల్ 10 పల్లె వెలుగు**



ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు తిరిగి పొందడానికి గొప్ప వరంగా సీఎంఆర్ఎఫ్ ఫండ్ నిలుస్తుందని ఈ సందర్భంగా కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన బ్యాగరి అశోక్ గత ఆరు నెలల క్రితం ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ గురై ప్రవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకొని తనకు రావాల్సిన దావకానకు అయిన ఖర్చులకోసం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి సహకారంతో మంజూరైన 60000 సీఎంఆర్ఎఫ్ చెక్కును నేడు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారునికి వరిగుంత గ్రామపంచాయతీ ఆవరణలో వరిగుంతం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులసమక్షంలోఅందించడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మీకు అత్యవసర సమయాల్లో ప్రైవేట్ దావకాలలో చికిత్స చేసుకున్నట్లయితే అట్టి బిల్లులు తీసుకువచ్చి ఇచ్చినట్లయితే మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారా మీకు అయిన దావఖాన ఖర్చుల మీకు ఇప్పించడానికి మేము ఎప్పుడు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశం అందరూ కూడా సద్వినియం చేసుకొని. అంతేకాకుండా గడిచిన రెండున్నర సంవత్సరాలలో మన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మన మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ద్వారా సుమారుగా కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇప్పటివరకు ఇప్పించడం జరిగిందని ఈ మీడియా ద్వారా మండల ప్రజలకు తెలియపరుస్తున్నాం. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విటల్ గౌడ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు అచ్చనపల్లి శ్రీరాములు వార్డు సభ్యులు బోడ దాస్ గౌడ్ పరిగ రమేష్ పెంట్యా నాయక్ సీనియర్ నాయకులు మల్లేశం శేఖర్ సత్యనారాయణ రాజు కిష్టాపూర్ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభాకర్ చిన్నారపు మల్లేశం ఎల్లప్ప గారి సత్యనారాయణ శ్రీహరి జోపేట ఉపేందర్ తిమ్మయ్య గారి మొగులయ్య తెలుపుగొండ కిష్టయ్య గుడాల గంగులు వడ్ల చంద్రం కమ్మర్ శేఖర్ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో లాకప్ డెత్ -పోలీసులకు ఉరిశిక్ష

## రోడ్ల దుస్థితిపై ఫిర్యాదు -నేత గెలిచె రోడ్లం తేలె



**జహీరాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 10**

'అధ్యక్షా.. నియోజకవర్గంలోని రోడ్లపై పెద్ద గుంతలు పడి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ద్విచక్ర వాహనదారులు గాయాల పాలవుతున్నారు. వెంటనే బాగు చేయించాలి' అని జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు పలుమారు అసెంబ్లీలో కోరినా ఇంతవరకు ఒక్క రోడ్డుకూ మోక్షం లభించలేదు. కనీసం ఈ వేసవిలోనైనా బాగు చేయించాలని ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలో దశాబ్దాల క్రితం వేసిన రహదారులు గుంతల మయంగా మారాయి. ఝరాసంగం మండలంలోని అల్గోల్, మైనార్తి, రాయపల్లి, బిడకన్నె, బావాజీగర్, బూర్దిపాడ్, జుప్పల్లి, తలమడుగు, కొప్పూర్, మల్కెన్ పెట్, షేకాపూర్, జీగిగుంట, కాశీంపూర్ తదితర గ్రామాలతో పాటు మొగుడంపల్లి మండలంలోని వివిధ తండాలకు గల రహదారులు గుంతల మయంగా మారాయి. కోహీర్ మండలంలోని పిగిడిగుమ్మల్, మదిగి, గర్వవాడ, వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, దిగ్వాల్వాడ్, బడంపేట, మనియార్ పల్లి, నాగరెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయి. ఝరాసంగం మండలంలోని దిగ్వాల్ నుంచి ఈదులపల్లి, మెడపల్లి, దేవరంపల్లి, పొటపల్లి, మారుకూర్-బూర్దిపాడ్, ఝరాసంగం, సిద్ధాపూర్, వసంతపల్లి, కోహీర్ ఫారెస్ట్ నుంచి చీల్వమద్ది, జిర్లపల్లి, ఝరాసంగం నుంచి పోటపల్లి, బోర్గాం, ఇస్లాంపూర్, పెద్దేల్మల్ రహదారులు దెబ్బతిన్నాయి. న్యాల్‌కల్ మండలంలోని హద్గి-డప్పూర్, మురజ్యాపూర్, కాకిజనవాడ, బసంత్‌పూర్, మెటల్‌కుంట, గంజేటి, హుస్సెల్లి, రాంతీర్థ్, హద్గి, రేత్నాపూర్ తదితర గ్రామాల రోడ్లు పాడయ్యాయి. నియోజకవర్గంలోని రహదారుల పరిస్థితిపై పలుమారు అసెంబ్లీలో ప్రస్తావించాను. సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రయత్నిస్తాను.

## 'విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్‌లు అందించాలి'

**మునుగోడు, ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే ఉచిత యూనిఫాంల కుట్టు విషయంలో పూర్తి నాణ్యత పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నలపరాజు వెంకన్న అన్నారు. ఈ మేరకు శుక్రవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో.. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి టీఎస్‌యూటీఎఫ్ వినతి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే ఉచిత యూనిఫాంల కుట్టు విషయంలో పూర్తి నాణ్యత పాటించాలని టీఎస్‌యూటీఎఫ్ (ఖాఖుఖీ) నల్లగొండ జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నలపరాజు వెంకన్న అన్నారు. ఈ మేరకు శుక్రవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. నాణ్యత లేని కుట్టు గత ఏడాది మహిళా సమాఖ్యల ద్వారా కుట్టించిన యూనిఫాంలు నాణ్యత లోపంతో ఉన్నాయని, విద్యార్థుల శరీర కొలతలకు ఏమాత్రం సంబంధం లేకుండా ఉండటం వల్ల అవి వృథా అవుతున్నాయని ఆరోపించారు. సింగిల్ స్టిచ్చింగ్ చేయడం వల్ల నెల రోజులకే కుట్లు ఊడిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కుట్టు ఛార్జీల పెంపు ప్రస్తుత స్టిచ్చింగ్ ఛార్జీలు చాలా తక్కువగా ఉండటం వల్ల టైలర్లు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వలేకపోతున్నారని, అందుకే ప్రస్తుతం ఇస్తున్న జతకు 75 రూపాయల బదులు అదనంగా జతకు 150 రూపాయల చొప్పున కుట్టు ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడు నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉన్న 134 పాఠశాలల్లో దాదాపు 7,700 మంది విద్యార్థులు బడుగు, బలహీన, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మేలు జరిగేలా మండల విద్యాధికారులతొ సమావేశం నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ వెంటనే విద్యాధికారులతో సమావేశం నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు కుట్టుటలో నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బిక్కుమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహ, ఉపాధ్యక్షుడు కూన్‌రెడ్డి సుధాకర్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

**ఏప్రిల్ 10 పల్లె వెలుగు**

కేసులు కడదాకా కొనసాగి బాధ్యులైన పోలీసులకు శిక్షలు పడిన సంఘటనలు బహుఅరుదుగానే ఉంటాయి. అలాంటి అరుదైనవాటిలో కీలకమైందిగా తమిళనాడు శాతాంకుళం (సైతాను కుంట అని అర్థం) కస్టడీ మరణాల కేసు నిలుస్తుంది. భారత్‌లో కేసులు కడదాకా కొనసాగి బాధ్యులైన పోలీసులకు శిక్షలు పడిన సంఘటనలు బహుఅరుదుగానే ఉంటాయి. అలాంటి అరుదైనవాటిలో కీలకమైందిగా తమిళనాడు శాతాంకుళం (సైతాను కుంట అని అర్థం) కస్టడీ మరణాల కేసు నిలుస్తుంది. ప్రపంచం కరోనా కల్లోలంతో కకావికలవుతున్న రోజుల్లో 2020 జూన్‌లో ఇది జరిగింది. ఇద్దరు తండ్రీకొడుకులను పోలీసులు పట్టుకుపోయి లాకప్ లో చిత్రహింసలు పెట్టి ఉసురు తీశారు. ఇంతకూ వారు దొంగలో, అక్రమ రవాణాదారులో, వైట్ కాలర్ నేరస్థులో కాదు. కరోనా లాక్‌డౌన్ గడువులోగా తమ మొబైల్ షాపు మూయకపోవడమే వారు చేసిన నేరం. ఈ కేసులో విచారణం కాలంలో చనిపోయిన వ్యక్తిని మినహాయించి మిగిలిన తొమ్మిది మంది పోలీసులకు విచారణ కోర్టు విధించిన మరణశిక్షను మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ధ్రువీకరించడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ముందుగా తండ్రి పి.జయరాజ్ (58)ను అరెస్టు చేసి తీసుకుపోయారు. అతడిని లాకప్ లో దారుణంగా కొడుతుంటే కొడుకు జే.బెన్నిక్స్ అడ్డుచెప్పాడు. దాంతో అహం దెబ్బతిన్న పోలీసులు అతడినీ 'లోపల వేసి' తమ ప్రతాపం చూపారు. అంతిమంగా తండ్రీకొడుకులు శవాలై మిగిలారు. ఈ మరణాలు జ్యుడీషియల్ కస్టడీలో జరగడం ఘోరం. ఈ ఘటన పౌరసమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై రాజకీయంగానూ ఇది పెద్ద దుమారమే రేపింది. చివరకు ఐక్యరాజ్య సమితి వరకూ ఈ కేసు ప్రకంపనలు వినిపించాయి. శిక్షలపై అపీలు చేసుకునేందుకు కోర్టు దోషులకు అవకాశం ఇచ్చింది. వాటిపై న్యాయ నిర్ణయం ఎలా ఉంటుందో చెప్పలేం. కానీ ఒకటి మాత్రం నిజం. కస్టడీ మరణాలకు దారితీసే పోలీసు కర్కశత్వానికి శాతంకుళం తీర్పు ఓ హెచ్చరికగా పని చేస్తుందని న్యాయకోవిదులు నమ్ముతున్నారు. నిజానికి ఈ కేసు కూడా అనుమానాస్పద మరణాల జాబితాలో చేరిపోయి అటకెక్కి ఉండేది. బాధితులు సాగించిన అలుపెరుగని న్యాయపోరాటం, చివరి వరకూ చెక్కుచెదరకుండా నిలిచి, అండదండలు అందించిన సాక్షులు ఈ అంతిమ విజయానికి కారకులని చెప్పాలి. న్యాయవ్యవస్థ అప్రమత్తతతో పాటుగా ఈ కేసులో ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం మహిళా హెడ్ కానిస్టేబుళ్లు రేవతి, సెల్వకుమారి తమ తోటి సిబ్బందికి వ్యతిరేకంగా చెప్పిన సాక్ష్యం. పోలీసులు స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ సాక్ష్యాలను తారుమారు చేస్తారని అనుమానించిన న్యాయాధికారులు ఆ ప్రాంగణాన్ని రెవెన్యూ విభాగం అధికారుల పర్యవేక్షణలో ఉంచడం గమనార్హం. అయినప్పటికీ ముందుగానే చాలావరకు ఆధారాలను నిర్మూలించగలిగారు. కానీ హెడ్ కానిస్టేబుళ్ల బలమైన సాక్ష్యం మొత్తం కథను మలుపు తిప్పడం ఈ కేసు ప్రత్యేకతగా నిలిచింది. వారి ధైర్యాన్ని అభినందించక తప్పదు. నిరాయుధులైన తండ్రీకొడుకులను నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపిన పోలీసు సిబ్బంది అరుదైన మరణశిక్షకు ఎంతైనా అర్హులని కోర్టు తేల్చిచెప్పింది. నేరస్థులను న్యాయశిక్షలు సంస్కరించాలా లేక ఉసురు తియ్యాలా అనే చర్చ చాలా పాతది. ఈ కేసులోనూ మరణశిక్షలు విధించడాన్ని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తన విధానాల మేరకు వ్యతిరేకించింది. ఆ తరహా యుక్తాయుక్త విచక్షణను అలా ఉంచుదాం. ప్రపంచంలో ఇప్పటికీ పెద్దసంఖ్యలో కస్టడీ మరణాలు చోటు చేసుకునే దేశాల్లో భారత్ ఉండటం విచారకరం. 2020-21లో 1940 కస్టడీ మరమాలు సంభవిస్తే 2021-22లో ఆ సంఖ్య 2544కు పెరిగింది. ఇందులో సింహభాగం దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చోటుచేసుకోవడం అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నది. కస్టడీలోకి తీసుకోవడం, అరెస్టు చేయడం వంటివి పోలీసు విధినిర్వహణలో తప్పనిసరి అంశాలుగా ఉండవచ్చు. కానీ స్టేషన్ నాలుగు గోడల మధ్య విచారణ పేరిట జరిగే హింస అసలు సమస్య. ఆ హింస మరణానికి దారితీస్తే ఏమిటనేది ఇంకా పెద్ద సమస్య. ఉరిశిక్షా, మరో శిక్షా అనేది వేరే విషయం. వీడియోగ్రఫీ, ఆరోగ్య పర్యవేక్షణ వంటి వ్యవస్థల చేర్పుతో పాటుగా జవాబుదారీని నిర్ధారించే కట్టుదిట్టమైన నిబంధనలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పేవారికి తగిన రక్షణ కల్పించడమూ ముఖ్యమే.కానీ ఒకటి మాత్రం నిజం. కస్టడీ మరణాలకు దారితీసే పోలీసు కర్కశత్వానికి శాతంకుళం తీర్పు ఓ హెచ్చరికగా పని చేస్తుందని న్యాయకోవిదులు నమ్ముతున్నారు. నిజానికి ఈ కేసు కూడా అనుమానాస్పద మరణాల జాబితాలో చేరిపోయి అటకెక్కి ఉండేది. బాధితులు సాగించిన అలుపెరుగని న్యాయపోరాటం, చివరి వరకూ చెక్కుచెదరకుండా నిలిచి, అండదండలు అందించిన సాక్షులు ఈ అంతిమ విజయానికి కారకులని చెప్పాలి. న్యాయవ్యవస్థ అప్రమత్తతతో పాటుగా ఈ కేసులో ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం మహిళా హెడ్ కానిస్టేబుళ్లు రేవతి, సెల్వకుమారి తమ తోటి సిబ్బందికి వ్యతిరేకంగా చెప్పిన సాక్ష్యం. పోలీసులు స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ సాక్ష్యాలను తారుమారు చేస్తారని అనుమానించిన న్యాయాధికారులు ఆ ప్రాంగణాన్ని రెవెన్యూ విభాగం అధికారుల పర్యవేక్షణలో ఉంచడం గమనార్హం. అయినప్పటికీ ముందుగానే చాలావరకు ఆధారాలను నిర్మూలించగలిగారు. కానీ హెడ్ కానిస్టేబుళ్ల బలమైన సాక్ష్యం మొత్తం కథను మలుపు తిప్పడం ఈ కేసు ప్రత్యేకతగా నిలిచింది. వారి ధైర్యాన్ని అభినందించక తప్పదు. నిరాయుధులైన తండ్రీకొడుకులను నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపిన పోలీసు సిబ్బంది అరుదైన మరణశిక్షకు ఎంతైనా అర్హులని కోర్టు తేల్చిచెప్పింది. నేరస్థులను న్యాయశిక్షలు సంస్కరించాలా లేక ఉసురు తియ్యాలా అనే చర్చ చాలా పాతది. ఈ కేసులోనూ మరణశిక్షలు విధించడాన్ని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తన విధానాల మేరకు వ్యతిరేకించింది. ఆ తరహా యుక్తాయుక్త విచక్షణను అలా ఉంచుదాం. ప్రపంచంలో ఇప్పటికీ పెద్దసంఖ్యలో కస్టడీ మరణాలు చోటు చేసుకునే దేశాల్లో భారత్ ఉండటం విచారకరం. 2020-21లో 1940 కస్టడీ మరమాలు సంభవిస్తే 2021-22లో ఆ సంఖ్య 2544కు పెరిగింది. ఇందులో సింహభాగం దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చోటుచేసుకోవడం అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నది. కస్టడీలోకి తీసుకోవడం, అరెస్టు చేయడం వంటివి పోలీసు విధినిర్వహణలో తప్పనిసరి అంశాలుగా ఉండవచ్చు. కానీ స్టేషన్ నాలుగు గోడల మధ్య విచారణ పేరిట జరిగే హింస అసలు సమస్య. ఆ హింస మరణానికి దారితీస్తే ఏమిటనేది ఇంకా పెద్ద సమస్య. ఉరిశిక్షా, మరో శిక్షా అనేది వేరే విషయం. వీడియోగ్రఫీ, ఆరోగ్య పర్యవేక్షణ వంటి వ్యవస్థల చేర్పుతో పాటుగా జవాబుదారీని నిర్ధారించే కట్టుదిట్టమైన నిబంధనలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పేవారికి తగిన రక్షణ కల్పించడమూ ముఖ్యమే. కానీ ఒకటి మాత్రం నిజం. కస్టడీ మరణాలకు దారితీసే పోలీసు కర్కశత్వానికి శాతంకుళం తీర్పు ఓ హెచ్చరికగా పని చేస్తుందని న్యాయకోవిదులు నమ్ముతున్నారు. నిజానికి ఈ కేసు కూడా అనుమానాస్పద మరణాల జాబితాలో చేరిపోయి అటకెక్కి ఉండేది. బాధితులు సాగించిన అలుపెరుగని న్యాయపోరాటం, చివరి వరకూ చెక్కుచెదరకుండా నిలిచి, అండదండలు అందించిన సాక్షులు ఈ అంతిమ విజయానికి కారకులని చెప్పాలి. న్యాయవ్యవస్థ అప్రమత్తతతో పాటుగా ఈ కేసులో ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం మహిళా హెడ్ కానిస్టేబుళ్లు రేవతి, సెల్వకుమారి తమ తోటి సిబ్బందికి వ్యతిరేకంగా చెప్పిన సాక్ష్యం. పోలీసులు స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ సాక్ష్యాలను తారుమారు చేస్తారని అనుమానించిన న్యాయాధికారులు ఆ ప్రాంగణాన్ని రెవెన్యూ విభాగం అధికారుల పర్యవేక్షణలో ఉంచడం గమనార్హం. అయినప్పటికీ ముందుగానే చాలావరకు ఆధారాలను నిర్మూలించగలిగారు. కానీ హెడ్ కానిస్టేబుళ్ల బలమైన సాక్ష్యం మొత్తం కథను మలుపు తిప్పడం ఈ కేసు ప్రత్యేకతగా నిలిచింది. నిజానికి ఈ కేసు కూడా అనుమానాస్పద మరణాల జాబితాలో చేరిపోయి అటకెక్కి ఉండేది. బాధితులు సాగించిన అలుపెరుగని న్యాయపోరాటం, చివరి వరకూ చెక్కుచెదరకుండా నిలిచి, అండదండలు అందించిన సాక్షులు ఈ అంతిమ విజయానికి కారకులని చెప్పాలి. న్యాయవ్యవస్థ అప్రమత్తతతో పాటుగా ఈ కేసులో ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం మహిళా హెడ్ కానిస్టేబుళ్లు రేవతి, సెల్వకుమారి తమ తోటి సిబ్బందికి వ్యతిరేకంగా చెప్పిన సాక్ష్యం. పోలీసులు స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ సాక్ష్యాలను తారుమారు చేస్తారని అనుమానించిన న్యాయాధికారులు ఆ ప్రాంగణాన్ని రెవెన్యూ విభాగం అధికారుల పర్యవేక్షణలో ఉంచడం గమనార్హం. అయినప్పటికీ ముందుగానే చాలావరకు ఆధారాలను నిర్మూలించగలిగారు. కానీ హెడ్ కానిస్టేబుళ్ల బలమైన సాక్ష్యం మొత్తం కథను మలుపు తిప్పడం ఈ కేసు ప్రత్యేకతగా నిలిచింది. వారి ధైర్యాన్ని అభినందించక తప్పదు. నిరాయుధులైన తండ్రీకొడుకులను నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపిన పోలీసు సిబ్బంది అరుదైన మరణశిక్షకు ఎంతైనా అర్హులని కోర్టు తేల్చిచెప్పింది. నేరస్థులను న్యాయశిక్షలు సంస్కరించాలా లేక ఉసురు తియ్యాలా



అనే చర్చ చాలా పాతది. ఈ కేసులోనూ మరణశిక్షలు విధించడాన్ని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తన విధానాల మేరకు వ్యతిరేకించింది. ఆ తరహా యుక్తాయుక్త విచక్షణను అలా ఉంచుదాం. ప్రపంచంలో ఇప్పటికీ పెద్దసంఖ్యలో కస్టడీ మరణాలు చోటు చేసుకునే దేశాల్లో భారత్ ఉండటం విచారకరం. 2020-21లో 1940 కస్టడీ మరమాలు సంభవిస్తే 2021-22లో ఆ సంఖ్య 2544కు పెరిగింది. ఇందులో సింహభాగం దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చోటుచేసుకోవడం అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నది. కస్టడీలోకి తీసుకోవడం, అరెస్టు చేయడం వంటివి పోలీసు విధినిర్వహణలో తప్పనిసరి అంశాలుగా ఉండవచ్చు. కానీ స్టేషన్ నాలుగు గోడల మధ్య విచారణ పేరిట జరిగే హింస అసలు సమస్య.ఇందులో సింహభాగం దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చోటుచేసుకోవడం అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నది. కస్టడీలోకి తీసుకోవడం, అరెస్టు చేయడం వంటివి పోలీసు విధినిర్వహణలో తప్పనిసరి అంశాలుగా ఉండవచ్చు. కానీ స్టేషన్ నాలుగు గోడల మధ్య విచారణ పేరిట జరిగే హింస అసలు సమస్య. ఆ హింస మరణానికి దారితీస్తే ఏమిటనేది ఇంకా పెద్ద సమస్య. ఉరిశిక్షా, మరో శిక్షా అనేది వేరే విషయం. వీడియోగ్రఫీ, ఆరోగ్య పర్యవేక్షణ వంటి వ్యవస్థల చేర్పుతో పాటుగా జవాబుదారీని నిర్ధారించే కట్టుదిట్టమైన నిబంధనలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పేవారికి తగిన రక్షణ కల్పించడమూ ముఖ్యమే. కానీ ఒకటి మాత్రం నిజం. కస్టడీ మరణాలకు దారితీసే పోలీసు కర్కశత్వానికి శాతంకుళం తీర్పు ఓ హెచ్చరికగా పని చేస్తుందని న్యాయకోవిదులు నమ్ముతున్నారు. నిజానికి ఈ కేసు కూడా అనుమానాస్పద మరణాల జాబితాలో చేరిపోయి అటకెక్కి ఉండేది. బాధితులు సాగించిన అలుపెరుగని న్యాయపోరాటం, చివరి వరకూ చెక్కుచెదరకుండా నిలిచి, అండదండలు అందించిన సాక్షులు ఈ అంతిమ విజయానికి కారకులని చెప్పాలి. న్యాయవ్యవస్థ అప్రమత్తతతో పాటుగా ఈ కేసులో ముఖ్యంగా చెప్పుకోదగిన అంశం మహిళా హెడ్ కానిస్టేబుళ్లు రేవతి, సెల్వకుమారి తమ తోటి సిబ్బందికి వ్యతిరేకంగా చెప్పిన సాక్ష్యం. పోలీసులు స్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్ సాక్ష్యాలను తారుమారు చేస్తారని అనుమానించిన న్యాయాధికారులు ఆ ప్రాంగణాన్ని రెవెన్యూ విభాగం అధికారుల పర్యవేక్షణలో ఉంచడం గమనార్హం. అయినప్పటికీ ముందుగానే చాలావరకు ఆధారాలను నిర్మూలించగలిగారు. కానీ హెడ్ కానిస్టేబుళ్ల బలమైన సాక్ష్యం మొత్తం కథను మలుపు తిప్పడం ఈ కేసు ప్రత్యేకతగా నిలిచింది. వారి ధైర్యాన్ని అభినందించక తప్పదు. నిరాయుధులైన తండ్రీకొడుకులను నిర్దాక్షిణ్యంగా కొట్టి చంపిన పోలీసు సిబ్బంది అరుదైన మరణశిక్షకు ఎంతైనా అర్హులని కోర్టు తేల్చిచెప్పింది. నేరస్థులను న్యాయశిక్షలు సంస్కరించాలా లేక ఉసురు తియ్యాలా అనే చర్చ చాలా పాతది. ఈ కేసులోనూ మరణశిక్షలు విధించడాన్ని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ తన విధానాల మేరకు వ్యతిరేకించింది. ఆ తరహా యుక్తాయుక్త విచక్షణను అలా ఉంచుదాం. ప్రపంచంలో ఇప్పటికీ పెద్దసంఖ్యలో కస్టడీ మరణాలు చోటు చేసుకునే దేశాల్లో భారత్ ఉండటం విచారకరం. 2020-21లో 1940 కస్టడీ మరమాలు సంభవిస్తే 2021-22లో ఆ సంఖ్య 2544కు పెరిగింది. ఇందులో సింహభాగం దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో చోటుచేసుకోవడం అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నది. కస్టడీలోకి తీసుకోవడం, అరెస్టు చేయడం వంటివి పోలీసు విధినిర్వహణలో తప్పనిసరి అంశాలుగా ఉండవచ్చు. కానీ స్టేషన్ నాలుగు గోడల మధ్య విచారణ పేరిట జరిగే హింస అసలు సమస్య. ఆ హింస మరణానికి దారితీస్తే ఏమిటనేది ఇంకా పెద్ద సమస్య. ఉరిశిక్షా, మరో శిక్షా అనేది వేరే విషయం. వీడియోగ్రఫీ, ఆరోగ్య పర్యవేక్షణ వంటి వ్యవస్థల చేర్పుతో పాటుగా జవాబుదారీని నిర్ధారించే కట్టుదిట్టమైన నిబంధనలు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే సమయంలో ధైర్యంగా ముందుకు వచ్చి సాక్ష్యం చెప్పేవారికి తగిన రక్షణ కల్పించడమూ ముఖ్యమే.

# మసకబారుతున్న తెలంగాణ ప్రతిష్ట

**మునుగోడు, ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ముందు మాట్లాడే ప్రతి మాటకు విలువ ఉంటుంది. అది కేవలం వ్యక్తిగత అభిప్రాయం కాదు. ప్రభుత్వ ధోరణిని ప్రతిబింబించే ప్రకటన. కానీ రేవంత్‌రెడ్డి పలుమార్లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ప్రాథమిక అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం రాజకీయంగా, ఆర్థికంగా, పరిపాలనాపరంగా దేశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. ఈ ప్రయాణంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు, రాష్ట్ర గౌరవం అన్నీ ముఖ్యమయ్యాయి. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి, ఆయన చేస్తున్న బహిరంగ వ్యాఖ్యలు, పరిపాలనా తీరు పట్ల విస్తృతంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఒక సీఎం స్థాయికి తగిన బాధ్యత, పరిజ్ఞానం, సంయమనం ఆయనలో కనిపించడం లేదనే అభిప్రాయం బలపడుతున్నది. ఈ ధోరణితో తెలంగాణ ప్రతిష్ట మసకబారుతున్నది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల ముందు మాట్లాడే ప్రతి మాటకు విలువ ఉంటుంది. అది కేవలం వ్యక్తిగత అభిప్రాయం కాదు. ప్రభుత్వ ధోరణిని ప్రతిబింబించే ప్రకటన. కానీ రేవంత్‌రెడ్డి పలుమార్లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ప్రాథమిక అవగాహన లోపం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇక్రిశాట్ సంస్థ అమెరికాకు చెందినదని చెప్పడం, సుంకేశుల ప్రాజెక్టు తెలంగాణకు చెందినదని తప్పుగా పేర్కొనడం, తెలంగాణకు మూడువైపులా సముద్రం ఉన్నదని ఒకసారి చెప్పడం, దేశంలో సముద్రతీరం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మరొకసారి పేర్కొనడం ప్రజలను విస్మయానికి గురిచేసింది. చాలా రాష్ట్రాలకు సముద్రతీరమే లేదు అనే సాధారణ విషయం కూడా ఆయనకు తెలియకపోవడం నాయకత్వ నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నది. అసభ్య భాషపదవికి అవమానం. రాజకీయ నాయకత్వంలో భాష, సంస్కారం చాలా కీలకం. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాటలు ప్రజలపై ప్రభావం చూపుతాయి. కానీ రేవంత్ తరచుగా బహిరంగ సభల్లో అసభ్య పదజాలం ఉపయోగించడం, బూతులు మాట్లాడటం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. ఈ విధమైన ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం మాత్రమే కాదు, ప్రభుత్వ గౌరవాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఒక సీఎం తన పదవిని గుర్తుంచుకుని మాట్లాడాలి. కానీ ఇక్కడ ఆ సంయమనం కనిపించకపోవడం ఆందోళన కలిగించే అంశం. కుల విభేదాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు. రాజ్యాంగ ప్రమాణం చేసిన వ్యక్తి సమాజంలో ఐక్యతను పెంపొందించాలి. కానీ ఒక కులాన్ని లక్ష్యంగా చేసుకొని పదేపదే విమర్శించడం, కించపరచడం సామాజిక శాంతికి భంగం కలిగించే చర్య. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం రాజకీయ స్వలాభం కోసం ఉద్దేశించినవే. ఇది సమాజంలో విభజనను, జాతి విద్వేషాన్ని పెంచే ప్రమాదం కలిగిస్తుంది. సీఎం స్థాయి వ్యక్తి ఈ రకమైన రాజకీయాలను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి హానికరం. భారతీయ న్యాయసంహిత అనుసరించి అలాంటి మాటలు మాట్లాడుతున్న రేవంత్ శిక్షార్హుడు. అవమానాలు అసహనం ఇంగ్లిష్ భాషపై పట్టులేని ముఖ్యమంత్రి, వీలయితే కష్టపడి ఆ భాషను నేర్చుకోడానికి ప్రయత్నం చేయాలి. కానీ ఆ భాషపై పట్టు ఉండి అనర్గళంగా మాట్లాడే వారిని ఉద్దేశిస్తూ వారిని కించపరచడం కూడా మరో వివాదాస్పద అంశం. ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతూ.. ఇంగ్లిష్ భాషపై పట్టు పెంచుకోవడానికి సాధన చేయాలని చెప్పకుండా విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి ఆ భాష గురించి 'ఇంగ్లీపీస్' భాష అంటూ వెకిలిగా మాట్లాటం ఎంతవరకు సమంజసం ? భారత్ భాషా వైవిధ్యంతో కూడిన దేశం. ప్రతి భాషకు గౌరవం ఉన్నది. అలాంటి దేశంలో భాష ఆధారంగా వ్యక్తులను చిన్నచూపు చూడటం అసహనాన్ని ప్రతిబింబిస్తుంది. అసెంబ్లీ మర్యాదల పట్ల నిర్లక్ష్యం: అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం. అక్కడ జరిగే చర్చలు ప్రజలకు మార్గదర్శకం కావాలి. కానీ అక్కడ కూడా తీవ్రమైన అసభ్య పదజాలం ఉపయోగించడం, ప్రతిపక్షంపై దాడికి తన పార్టీ సభ్యులను రెచ్చగొట్టడం, వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య ప్రమాణాలను దిగజార్చుతున్నది. హార్వర్డ్‌లో శిక్షణప్రయోజనం ఏమిటి? ప్రభుత్వ ఖర్చుతో రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో మూడు రోజుల కోర్సు చేయడం గురించి కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆ ప్రతిష్టాత్మక యూనివర్సిటీకి వెళ్లి వచ్చిన తర్వాత కూడా సీఎం తీరు మారలేదు. విదేశాల్లో ఉన్న లక్షలాది తెలంగాణ విద్యార్థులను, రకరకాల



ఉద్యోగాలు చేసుకొని జీవిస్తున్న వారిని కించపరిచేలా బాత్రూమ్‌లు, బాసాన్లు (వంటకు ఉపయోగించిన గిన్నెలు) కడుక్కొని బతుకుతున్నవారిగా కించపరుస్తూ మాట్లాడే మాటలు కూడా ముఖ్యమంత్రి స్థాయికి తగినవి కావు. కేసీఆర్‌తో పోలికరాజకీయ వ్యూహమా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించిన నాయకుడిగా కేసీఆర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఆ స్థాయిని అందుకోలేకపోవడం సాధ్యం కాదు కాబట్టే రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాలనలోని లోపాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను అసహనంతో దూషించడం సరికాదు. విమర్శలు రాజకీయాల్లో సహజం. కానీ అవి వ్యక్తిగత దూషణలుగా మారితే ప్రజలు అంగీకరించరు. పాలకులలు అభివృద్ధి పనులతోనే ప్రజల విశ్వాసం పొందాలి. అబద్ధాలు, వివాదాలు విశ్వసనీయతపై ప్రభావం రేవంత్‌రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు, వాటి అమలు మధ్య వ్యత్యాసం ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసు వంటి వివాదాలు ఎదుర్కొంటున్నా ఆయన మరిన్ని వివాదాలకు కారణమవుతున్నారు. ప్రజలు నిత్యం మోసపోవడానికి సిద్ధంగా ఉంటారని అంటూ, వారికి మోసపు వాగ్దానాలు చేసి మోసం చేయాలని చెప్పడం కూడా చూశాం. వ్యవహారశైలిలో మార్పు లేకపోవడం. కనీసం ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తర్వాతనైనా రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వంలో మార్పు రావాల్సిందది. బాధ్యత, పరిపక్వత పెరగాల్సింది. కానీ రేవంత్ వ్యవహార శైలిలో పెద్దగా మార్పు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. ప్రజల జీవనంపై వ్యాఖ్యలువాస్తవాలకు విరుద్ధం ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరా విషయంలో ఎదురవుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కొంటారని ఢిల్లీలో మీడియా రేవంత్‌ను ప్రశ్నిస్తే.. సరైన సమాధానం చెప్పలేక పురాతన కాలంలో మాదిరిగా 'రెండు రాళ్లను కొట్టి నిప్పు పుట్టించి కట్టెలతో వంట చేసుకోవాలి' అంటూ చులకనగా వ్యాఖ్యలు చేయడం విమర్శలకు కారణమైంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు చేయకుండా మరింత అసహనంతో వ్యవహరిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాసే ప్రయత్నం సీఎం చేస్తున్నారు. 1980లో బిహార్‌లో ప్రవేశపెట్టిన ప్రెస్ బిల్లు భారత రాజకీయ చరిత్రలో వివాదాస్పదమైన చట్ట ప్రతిపాదనగా నిలిచింది. ఆ బిల్లును అప్పటి ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆ బిల్లులోని ముఖ్యాంశాలు ఈ బిల్లు ప్రకారం అసత్యం, అపకీర్తిని తెచ్చే లేదా ప్రజలను రెచ్చగొట్టే వార్తలను ప్రచురించిన పత్రికలపై కఠిన శిక్షలు విధించేందుకు ప్రభుత్వం అధికారం పొందేది. పత్రిక యజమానులు, ఎడిటర్లు, రిపోర్టర్లకు జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉండేది. ప్రెస్ స్వేచ్ఛపై నియంత్రణలు పెంచేవిధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ప్రెస్ స్వేచ్ఛను కట్టడి చేసే ప్రయత్నంగా పత్రికా వర్గాలు భావించాయి. ఇది భారత రాజ్యాంగంలోని అభివ్యక్తి స్వేచ్ఛ విరుద్ధమని విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా పత్రికాసంస్థలు, జర్నలిస్టు సంఘాలు, ప్రతిపక్షాల ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, సమ్మెలు చేశారు. అది ఒక రాష్ట్ర సమస్యగా కాకుండా, దేశవ్యాప్తంగా ప్రెస్ స్వేచ్ఛకు ముప్పుగా భావించారు. ఆ నల్లచట్టం మీద వచ్చిన వ్యతిరేకతతో చివరకు ఆ బిల్లు అమల్లోకి రాలేదు. దేశంలో ప్రెస్ స్వేచ్ఛను కాపాడుకోవడంలో ఆ ఉద్యమం ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 1975లో కేంద్రం ప్రకటించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక ఘట్టం. ముఖ్యంగా ఆర్టికల్ 19 కింద ఉన్న స్వేచ్ఛను ఇందిరాగాంధీ సర్కార్ నిలిపివేసింది. మెయింటెనెన్స్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మిసా) ద్వారా వేలాది మంది రాజకీయ నేతలు, కార్యకర్తలను విచారణ లేకుండా పోలీసులు అరెస్ట్ చేశారు. మీడియాపై కఠిన సెన్సార్ విధించడం వల్ల స్వేచ్ఛగా వార్తలు ప్రచురించే అవకాశం లేకపోయింది. ఆ స్థాయిని

అందుకోలేకపోవడం సాధ్యం కాదు కాబట్టే రేవంత్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పాలనలోని లోపాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను అసహనంతో దూషించడం సరికాదు. విమర్శలు రాజకీయాల్లో సహజం. కానీ అవి వ్యక్తిగత దూషణలుగా మారితే ప్రజలు అంగీకరించరు. పాలకులలు అభివృద్ధి పనులతోనే ప్రజల విశ్వాసం పొందాలి. అబద్ధాలు, వివాదాలు విశ్వసనీయతపై ప్రభావం రేవంత్‌రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు, వాటి అమలు మధ్య వ్యత్యాసం ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసు వంటి వివాదాలు ఎదుర్కొంటున్నా ఆయన మరిన్ని వివాదాలకు కారణమవుతున్నారు. ప్రజలు నిత్యం మోసపోవడానికి సిద్ధంగా ఉంటారని అంటూ, వారికి మోసపు వాగ్దానాలు చేసి మోసం చేయాలని చెప్పడం కూడా చూశాం. వ్యవహారశైలిలో మార్పు లేకపోవడం. కనీసం ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన తర్వాతనైనా రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వంలో మార్పు రావాల్సిందది. బాధ్యత, పరిపక్వత పెరగాల్సింది. కానీ రేవంత్ వ్యవహార శైలిలో పెద్దగా మార్పు కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. ప్రజల జీవనంపై వ్యాఖ్యలువాస్తవాలకు విరుద్ధం ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న వంటగ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరా విషయంలో ఎదురవుతున్న సవాళ్లను ఎలా ఎదుర్కొంటారని ఢిల్లీలో మీడియా రేవంత్‌ను ప్రశ్నిస్తే.. సరైన సమాధానం చెప్పలేక పురాతన కాలంలో మాదిరిగా 'రెండు రాళ్లను కొట్టి నిప్పు పుట్టించి కట్టెలతో వంట చేసుకోవాలి' అంటూ చులకనగా వ్యాఖ్యలు చేయడం విమర్శలకు కారణమైంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు చేయకుండా మరింత అసహనంతో వ్యవహరిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టి ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాసే ప్రయత్నం సీఎం చేస్తున్నారు. 1980లో బిహార్‌లో ప్రవేశపెట్టిన ప్రెస్ బిల్లు భారత రాజకీయ చరిత్రలో వివాదాస్పదమైన చట్ట ప్రతిపాదనగా నిలిచింది. ఆ బిల్లును అప్పటి ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రా ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆ బిల్లులోని ముఖ్యాంశాలు ఈ బిల్లు ప్రకారం అసత్యం, అపకీర్తిని తెచ్చే లేదా ప్రజలను రెచ్చగొట్టే వార్తలను ప్రచురించిన పత్రికలపై కఠిన శిక్షలు విధించేందుకు ప్రభుత్వం అధికారం పొందేది. పత్రిక యజమానులు, ఎడిటర్లు, రిపోర్టర్లకు జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉండేది. ప్రెస్ స్వేచ్ఛపై నియంత్రణలు పెంచేవిధంగా ఈ బిల్లును రూపొందించారు. ఈ బిల్లు ప్రెస్ స్వేచ్ఛను కట్టడి చేసే ప్రయత్నంగా పత్రికా వర్గాలు భావించాయి. ఇది భారత రాజ్యాంగంలోని అభివ్యక్తి స్వేచ్ఛ విరుద్ధమని విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా పత్రికాసంస్థలు, జర్నలిస్టు సంఘాలు, ప్రతిపక్షాల ప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు, సమ్మెలు చేశారు. అది ఒక రాష్ట్ర సమస్యగా కాకుండా, దేశవ్యాప్తంగా ప్రెస్ స్వేచ్ఛకు ముప్పుగా భావించారు. ఆ నల్లచట్టం మీద వచ్చిన వ్యతిరేకతతో చివరకు ఆ బిల్లు అమల్లోకి రాలేదు. దేశంలో ప్రెస్ స్వేచ్ఛను కాపాడుకోవడంలో ఆ ఉద్యమం ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 1975లో కేంద్రం ప్రకటించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక కీలక ఘట్టం. ముఖ్యంగా ఆర్టికల్ 19 కింద ఉన్న స్వేచ్ఛను ఇందిరాగాంధీ సర్కార్ నిలిపివేసింది. మెయింటెనెన్స్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మిసా) ద్వారా వేలాది మంది రాజకీయ నేతలు, కార్యకర్తలను విచారణ లేకుండా పోలీసులు అరెస్ట్ చేశారు. మీడియాపై కఠిన సెన్సార్ విధించడం వల్ల స్వేచ్ఛగా వార్తలు ప్రచురించే అవకాశం లేకపోయింది.42వ రాజ్యాంగ సవరణ ద్వారా ద్వారా కేంద్ర ప్రభుత్వ అధికారాలను విస్తృతం చేశారు. మొత్తంగా, ఎమర్జెన్సీ కాలం ప్రజాస్వా మ్య విలువలకు పెద్ద సవాల్‌గా నిలిచింది. భారత రాజ్యాంగ హక్కుల ప్రాముఖ్యతను ఎమర్జెన్సీ మరింతగా గుర్తుచేసింది. జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో జరిగిన సంపూర్ణ ప్రజాస్వామ్య పోరాటంతో ప్రజలు నాటి నిరంకుశ పాలనను వ్యతిరేకించారు. అనంతరం ప్రజాప్రభుత్వం ఏర్పడి ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగింది. వాటి నుంచి గుణపాఠం నేర్చుకొని ప్రజాస్వామిక పాలనను అందించాలి. కానీ కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు హేట్ స్పీచ్ రెగ్యులేషన్ బిల్ రూపొందించాయి. తమ ప్రభుత్వాల పాలనలోని వైఫల్యాలను ప్రశ్నించే ప్రజల, ప్రజలను అప్రమత్తం చేస్తున్న వారి ప్రాథమిక హక్కులను కాలరాసేలా నల్లచట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేయడం సిగ్గుచేటు.

# వైసీపీ... నిండా మునిగిన ఓడ



**ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**

ఒకప్పుడు ఆంధ్రా రాజకీయాల్లో తిరుగులేని నౌకలా కనిపించిన వైసీపీ, నేడు మునిగిపోయిన టైటానిక్ నౌకను తలపిస్తోంది. సముద్ర గర్భంలో ఉన్న టైటానిక్ నౌక కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే. వైసీపీ కూడా...ఒకప్పుడు ఆంధ్రా రాజకీయాల్లో తిరుగులేని నౌకలా కనిపించిన వైసీపీ, నేడు మునిగిపోయిన టైటానిక్ నౌకను తలపిస్తోంది. సముద్ర గర్భంలో ఉన్న టైటానిక్ నౌక కేవలం ఒక జ్ఞాపకం మాత్రమే. వైసీపీ కూడా రాజకీయ చరిత్రలో ఒక అధ్యాయంగా మిగిలిపోనున్నదా? టైటానిక్ ఓడ మంచుకొండను ఢీకొన్నట్టే, వైసీపీ కూడా అతివిశ్వాసం, అంతర్గత లోపాలు, అహంకారం, అరాచకంతో ప్రజా వ్యతిరేకత అనే మంచుకొండను ఢీ కొట్టింది. ఓడ మునిగిపోయిన తర్వాత సముద్రం నిశ్శబ్దంగా మారినట్లు, ప్రస్తుత రాజకీయ ముఖచిత్రంలో వైసీపీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. టైటానిక్ నౌక విషాదం సాంకేతిక లోపమైతే, వైసీపీ పతనం ప్రతీకారం, రాజకీయ వ్యూహాల వైఫల్యంతో ఓడ మునిగిపోయింది. టైటానిక్ షిప్‌లా వైసీపీ భవిష్యత్తు కూడా ఏ దిశగా వెళ్తుందో చరిత్రే చెబుతుంది. వెలుగుల కాంతిలో బయలుదేరిన టైటానిక్ భారీ నౌక చివరకు మంచుకొండను ఢీకొని అగాధంలో మునిగిపోయినట్లే, వైసీపీ రాజకీయ ప్రయాణం కూడా అదే దిశగా సాగుతోంది. ప్రజల విశ్వాసం అనే సముద్రంలో ప్రయాణం మొదలుపెట్టిన వైసీపీ అహంకార పాలనతో ప్రజల విశ్వాసం కోల్పోయింది. రాష్ట్ర అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళిక లేకపోవడం, పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం యువత నిరాశ చెందడం, జాబ్‌లు ఇవ్వలేకపోవడం, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోయేలా చేసింది. అమరావతి రాజధాని విషయంలో స్పష్టత లేకుండా మూడు రాజధానుల గందరగోళం సృష్టించడం వల్ల రైతులు, పెట్టుబడిదారులు, సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఇవన్నీ వైసీపీ అనే టైటానిక్ నౌకను అగాధంలోకి నెట్టాయి.

# అమరావతి వ్యయంపై దుష్ప్రచారం

**అమరావతి ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**



అవినీతి అనే ఒకే మాటతో అమరావతిని మసకబార్చే ప్రయత్నం చేస్తున్నారు జగన్. రాజధానిలో జరుగుతున్న నిర్మాణాల్లో అవినీతి జరిగిపోతోందని, అడ్డగోలుగా ఖర్చుపెడుతున్నారని, ప్రభుత్వంపై పెనుభారం పడుతోందని, కళ్లముందు అవినీతి జరిగిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని జగన్‌రెడ్డి సుద్దపూస విమర్శలు వినడానికే రోతగా ఉన్నాయి. అమరావతిలో సచివాలయం, విభాగాధిపతుల ఆఫీసులు, అధికారుల నివాస సముదాయాల నిర్మాణం చేస్తున్న విషయం తెలిసిందే. చదరపు అడుగు నిర్మాణానికి రూ.10వేల నుంచి 13వేల దాకా ఖర్చు పెడుతున్నారని జగన్ ఆరోపించారు. కానీ అమరావతిలో నిర్మాణం చేసే ఏ భవనంపైనా అంత ఖర్చు లేనే లేదు. అధికారిక లెక్కల ప్రకారం, సవరించిన ధరల మేరకు చదరపు అడుగు నిర్మాణానికి కనిష్ఠంగా రూ.5 వేలు, గరిష్ఠంగా రూ.6,884 మాత్రమే ఖర్చవుతున్నట్లు సమాచారం. 2018లో అనుకున్న అంచనా వ్యయానికి, 202425లో చేసే ఖర్చుకు చాలా తేడా ఉంటుంది. సిమెంట్, స్టీల్ గత ఐదేళ్ళలో నిర్మాణ సామాగ్రి ధరలు 40శాతానికి పైగా పెరిగాయి. కూలీల ఖర్చు, నైపుణ్యం కలిగిన కార్మికుల వేతనాలు కూడా భారీగా పెరిగాయి. ప్రధానంగా జగన్‌రెడ్డి అమరావతి పనులను నిలిపివేయడం వల్లే ఈ అదనపు భారం పడిందన్న విషయం జగన్ అండ్ కో తెలుసుకోవాలి. ఒక సాధారణ ఇల్లు కట్టుకునే ధరతో, ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణాన్ని పోల్చడం వారి అజ్ఞానానికి, కుట్రపూరిత ఆరోపణలకు నిదర్శనం. సచివాలయం 1, 2 టవర్లలో నిర్మాణం, వసతులు, ఫర్నిచర్, ఇతర సదుపాయాలతో కలిపి చదరపు అడుగుకు అవుతున్న ఖర్చు గరిష్ఠంగా రూ.5వేలు. 201419 నడుమ ప్రతిపాదించిన నిర్మాణ వ్యయం రూ.3,200గా ఉంటే, ఇప్పుడు పెరిగిన ధరలతో 5 వేలకు చేరింది. అంటే సగటున రూ.1,800 పెరిగింది. ఇందుకు కారణం జగన్ రెడ్డే. ఆనాడు రాజధాని పనులను ఆపకుండా ఉంటే ఈ పాటికి సచివాలయం బ్లాకుల నిర్మాణం పూర్తయి అదనపు ఖర్చు భారం ప్రభుత్వంపై పడేది కాదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల కోసం పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. కానీ జగన్ చెబుతున్న ఖర్చు ఎక్కడా లేదు. అమరావతి నిర్మాణ వ్యయం పెరగడానికి తనే కారణమై ఉండి కూడా జగన్‌రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డి విశాఖలోని రుషికొండపై రాజసౌధం నిర్మించుకున్నారు. అక్కడ ముందు టూరిజం రిసార్ట్ అని చెప్పి రూ.500 కోట్లతో నిర్మాణం చేపట్టి, చివరకు దానిని సీఎం క్యాంపు కార్యాలయంగా మార్చాలని ప్రయత్నించిన ఘనత ఆయనదే. రుషికొండ ప్యాలెస్‌ను ప్రభుత్వ ఖర్చుతోనే నిర్మించారు. సగటున ఒక్కో చదరపు అడుగు నిర్మాణానికి అయిన ఖర్చు రూ.15,293. ఆ ప్యాలెస్‌లో ఒక బాత్‌రూం ఇంటీరియర్ ఖర్చే రూ.16 లక్షలని సమాచారం. ఇంటీరియర్ టెండర్‌ను సొంత మనుషులకు, బంధువులకు కట్టబెట్టిన ఉదంతం కూడా వెలుగులోకి వచ్చింది.

# గెలవలేని యుద్ధాల్లో అమెరికాకు తీరని దాహం

**ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**

జంతువులనూ మనుషులనూ వేరుచేసేది మౌలికంగా భాషేనని మనందరమూ అనుకుంటాం. గతం, వర్తమానం, భవిష్యత్తుల గురించి ఆలోచించుకుని మంచికో చెడుకో అడుగులు వేసే సామర్థ్యం మనుషులకు. జంతువులనూ మనుషులనూ వేరుచేసేది మౌలికంగా భాషేనని మనందరమూ అనుకుంటాం. గతం, వర్తమానం, భవిష్యత్తుల గురించి ఆలోచించుకుని మంచికో చెడుకో అడుగులు వేసే సామర్థ్యం మనుషులకు మాత్రమే ఉందని ఆధునిక విజ్ఞానం మనకు నేర్పింది. ఆ సామర్థ్యాన్ని సాధ్యంచేసింది భాషేనని అనేక విధాలా నిరూపణా అయ్యింది. మన ఆలోచనలన్నీ భాష ద్వారానే సాగుతాయి. సంస్కృతిలోని మంచిచెడులూ భాష ద్వారానే వ్యక్తం అవుతాయి. మనం వాడే పదాలు, వాక్యాలు మనం ఏమిటో తెలుపుతాయి. మనం ఎంతటి క్రూరులమో, దయాపరులమో మనం వాడే భాష ద్వారానే వెల్లడవుతుంది. దీనికి ఎవరూ మినహాయింపుకాదు. అమెరికా అధ్యక్షుడైనా, ఆటవికుడైనా ఈ నియమం నుంచి తప్పించుకోలేరు. ఇరాన్ నాగరికతను ఒక్క రాత్రిలో సర్వనాశనం చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేశారు. ఎన్నడో గతించిన రాతియుగానికి మళ్లీ ఇరాన్‌ను తీసుకువెళతాననీ చాలాసార్లు భయపెట్టారు. అత్యంత ఆధునాతన దేశానికి అధ్యక్షుడైన వ్యక్తి నుంచి ఇట్లాంటి భాష ఎట్లా వచ్చింది? గతంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కంటికి కన్ను.. పంటికి పన్ను అనే రీతిలో యుద్ధదారుణాలెన్నో చరిత్ర నిండా నమోదయ్యాయి. ఆ రక్తసిక్త, అమానవీయ చరిత్రను దాటి సమాజం చాలా ముందుకూ వచ్చింది. రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకునే వర్గాన్నీ, దాని అదుపాజ్ఞల్లో ఉండే విశాల ప్రజానీకాన్ని వేరుచేసి చూసే విజ్ఞతనూ మనం ఎంతోకొంత సంపాదించుకున్నాం. కక్షలుంటే, ప్రతీకారాలుంటే రాజ్యాధికారాన్ని గుప్పిట్లో పెట్టుకున్న వాళ్లమీదే గురిపెట్టాలి కానీ సామాన్య ప్రజానీకాన్ని వాటికి బలిచేయకూడదనే యుద్ధనీతులను మనం అభివృద్ధి చేసుకున్నాం. అందుకే 'నాగరికతలను అంతం చేస్తాం... ఒక దేశం మొత్తాన్ని రాతియుగానికి తీసుకెళతాం' అనే ప్రకటనలను హర్షించలేని పరిస్థితిలో మనం ఉన్నాం. యూదులను సమూలంగా నాశనం చేస్తామని ఒకనాడు హిట్లర్ చేసిన ప్రకటన ఆధునిక యుగంలో క్రూరత్వానికీ, అనాగరికతకూ, అమానవీయానికీ ప్రతీకగా నిలిచిపోయింది. హిట్లర్ దృష్టిలో యూదు పెట్టుబడిదారులు తప్పుచేశారు. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోవటానికీ, ఆ తర్వాత ఆర్థిక సంక్షోభం తలెత్తటానికీ వారే కారణమని ఆరోపించాడు. మరో ప్రపంచ యుద్ధమంటూ వస్తే యూదు జాతే దానికి కారణమవుతుందనీ అందుకది తన అస్తిత్వాన్ని మూల్యంగా చెల్లించుకోవాలని హిట్లర్ చేసిన ప్రకటన ఎంతో హేయమైందిగా ఇప్పటికీ భావిస్తాం. కారణాలు ఏవైనా హిట్లరే రెండో ప్రపంచ యుద్ధాన్ని ఆరంభించి యూదులను ఊచకోతకోశారు. ఇరాన్ పాలకవర్గం మీద ట్రంప్‌కూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకూ కక్ష ఉండొచ్చు. తామనుకున్న రీతిలో ఇరాన్ పాలకవర్గం వ్యవహరిస్తూ ఉండకపోవచ్చు. అక్కడి మతప్రేరిత పాలనా పద్ధతులు వారిద్దరికీ నచ్చకపోవచ్చు. అక్కడి ప్రభుత్వాన్ని ఉంచాలా తుంచాలా అన్నది ఆ పాలన ఫలితాలను అనుభవించే ప్రజలే నిర్ణయించుకోవాలి. ఆ హక్కుని హరించే అధికారం మరో దేశానికి ఉండకూడదు. ఆధునిక రాజనీతి చెప్పేదీ అదే! ఇరాన్ పాలకవర్గం తమకు పాదాక్రాంతం కాకపోతే ఆ దేశ నాగరికతనే వినాశనం చేస్తామంటూ ట్రంప్ పదేపదే చేస్తోన్న హెచ్చరికలు ఆనాటి హిట్లర్ ప్రకటననే గుర్తుకు తెస్తున్నాయి. ఎవరూ తోసిపుచ్చలేని కొన్ని సహజసిద్ధ హక్కులతో ప్రజలందరూ జన్మిస్తారనీ వాటిని ఏ రాజ్యమూ ఉపేక్షించలేదనీ, కాలరాయలేదనీ చెప్పటమే పరమోద్దేశంగా అమెరికా స్వాతంత్ర్య ప్రకటనను రూపొందించారు. జీవించే హక్కు, స్వేచ్ఛగా బతికే హక్కు, సంతోషం కోసం ప్రయత్నించే హక్కు.. ప్రజలందరికీ ఉంటాయని ఘనంగా వ్యక్తంచేసిన ఆ ప్రకటన వెలుగులో ట్రంప్ వ్యాఖ్యలనూ, హెచ్చరికలనూ చూస్తే ఈనాటి అమెరికా ఏ స్థాయికి చేరుకుంటోందో స్పష్టంగానే తెలుస్తుంది. నాగరికత అంతం గురించి ట్రంప్ నోటివెంట అంత యధాలాపంగా మాటలు రావటాన్ని భాషా ప్రయోగంలో వాచాలత్వంగానూ భావించలేం. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడూ ట్రంప్‌లాగా సొంతంగా పెట్టుకున్న ప్రసారసాధనాల్లో వాచాలత్వానికి నిదర్శనం అనిపించేలా వ్యాఖ్యలూ, విమర్శలూ చేయలేదు. కానీ ట్రంప్ వాచాలత్వాల వెనుక నిలకడలేని తనమే ఉంటుందని మనం సరిపెట్టుకోలేం. వాచాలత్వాలు, నోటిదురుసులు వెనుక శతాబ్దాల చరిత్ర దాగి ఉంటుంది. స్థానిక నాగరికతల విధ్వంసాల పునాదిపైనే అమెరికాలో యూరోపియన్ల ఆధిపత్యం మొదలైంది. భారత్‌కు సముద్రమార్గాన్ని కనుక్కోటానికి చేసిన ప్రయత్నాల్లో భాగంగా యాదృచ్ఛికంగా అమెరికా ఖండానికి చేరుకున్న యూరపు నావికులూ, సాహసగాళ్లూ అక్కడ నయానా, భయానా కాలక్రమంలో అనేక సంస్కృతులనూ, నాగరికతలనూ ధ్వంసం చేశారు. అక్కడి ప్రజలు ఎన్నడూ చూడని రోగాలనూ రొష్టులనూ వ్యాపింపచేసి నాగరికతలే కూలిపోవటానికి కారణమయ్యారు. యూరపు వాతావరణంలో ఉండే వైరస్‌లూ, సూక్ష్మక్రిములూ అమెరికా ఖండంలో ఒకప్పుడు లేవు. అందుకే అక్కడి ప్రజల్లో వాటికి వ్యతిరేకంగా రోగనిరోధక శక్తీ అభివృద్ధి కాలేదు. మనుషులకు వచ్చే వ్యాధులకు మూలాలు చాలా వరకూ జంతువుల్లో ఉంటాయి. ఆ జంతువులను ఉపయోగించుకునే ప్రజలకు వాటి ద్వారా సంక్రమించే రోగాలకు తట్టుకునే నిరోధక శక్తి కాలక్రమంలో పెరుగుతుంది. యూరపు, ఆసియా, ఆఫ్రికా (పాతప్రపంచం)ల్లో ఆవులు, ఎద్దులు, గుర్రాలు, మేకలు, గొర్రెలు, పందులు, ఒంటెలు, కోళ్లు, గాడిదలు, కుక్కలు, పిల్లులతో శతాబ్దాల పాటు ప్రజలు సహజీవనం చేశారు. వీటన్నిటినీ కొత్త ప్రపంచానికి (అమెరికా ఖండం) తీసుకువెళ్లటంతో వాటిల్లో రోగకారకాలుగా ఉండే సూక్ష్మక్రిములూ, వైరస్‌లూ అక్కడ అడుగుపెట్టాయి. వీటిని తట్టుకునే రోగనిరోధకశక్తి లేని స్థానికులు వాటి బారినపడి









పిట్టల్లా రాలిపోయారు. ఇట్లా పాతప్రపంచంలోని జంతుకోటినీ, వృక్షకోటినీ అమెరికా ఖండంలో ప్రవేశపెట్టటాన్ని పర్యావరణ సామ్రాజ్యవాదంగా వర్ణిస్తూ అల్ఫ్రెడ్ క్రాజ్బీ మనందరమూ ఆశ్చర్యపోయే రీతిలో అద్భుతంగా విశ్లేషిస్తూ ఒక పరిశోధనా పుస్తకాన్నే రాశారు. యుద్ధాలతో, అంటించిన రోగాలతో అమెరికా ఖండంలోని మూడు మహానాగరికతలను (మాయా, అజ్టెక్, ఇన్కా) యూరోపియన్లు అంతం చేశారు. ఇక వందలాది స్థానిక జాతులూ అక్కడ అలాగే కనుమరుగయ్యాయి. యూరోపియన్లు రాకముందు అమెరికా ఖండంలో 5 నుంచి 6 కోట్ల మంది ప్రజలుంటే 17వ శతాబ్దం చివరికి వచ్చేటప్పటికీ వారిలో 90శాతం మంది కనుమరుగైపోయారు. బంగారం, వెండి, రాగి లోహాలు పుష్కలంగా ఉండే కొత్త ప్రపంచంలో ప్రజలకు ఇనుము గురించి తెలియదు. ఇనుములేదు కాబట్టి ఉక్కుని తయారు చేయటమూ నేర్చుకోలేదు. అందుకే ఉక్కు ఆయుధాలతో స్థానికులను లొంగదీసుకుని అక్కడి బంగారం, వెండి నిల్వలను భారీగా యూరపుకు తరలించుకుపోయారు. పారిశ్రామిక విప్లవానికి కావాల్సిన పెట్టుబడులను భారీగానే సమకూర్చుకున్నారు. అమెరికా ఖండంలో నాగరికతల, జాతుల విధ్వంసం అనేది ఎంత దారుణంగా జరిగిందో చరిత్రను పైపైన చదివినా తేలికగానే తెలుస్తుంది. ట్రంప్ నోటివెంట నాగరికత విధ్వంసం అనే మాట రావటానికి ఆయన పరిమిత మేధలో కూడా ఆ చరిత్ర ఏదో మూల కదలాడుతూ ఉండటమే కారణమై ఉండొచ్చు అమెరికా ఖండాన స్థానిక నాగరికతల విధ్వంసం తేలికగానే జరిగి ఉండొచ్చు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో అది సాధ్యమైంది. కాదనలేం. కానీ ఇరాన్ నాగరికతనూ అలా అంతం చేయగలమనే ఆలోచన రావటమూ, అందుకోసం ఎంతటి ఆయుధశక్తినైనా ప్రయోగిస్తామని ప్రకటించటమూ చూస్తే గత అనుభవాలనూ చరిత్రనూ ఎంత అల్పదృష్టితో చూస్తున్నారనేది స్పష్టంగా అర్థమవుతుంది. వియత్నాం యుద్ధంలో ఏ జరిగిందన్నది అమెరికాకు గుర్తుకు రాకపోవటమే విచిత్రంగా ఉంది. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వివిధ దేశాల్లో ప్రయోగించిన మొత్తం బాంబుల కంటే ఎక్కువగా వియత్నాంలో ప్రయోగించారు. అడవులను దగ్ధం చేశారు. విషవాయువులను విచ్చలవిడిగా వెదజల్లారు. గ్రామాలకు గ్రామాలనే తగలపెట్టారు. 5 లక్షలకు పైగా సైన్యాన్ని దించారు. ఒళ్లంతా మండించే విషరసాయనాలతో ప్రజలు హాహాకారాలు చేసే దృశ్యాలను నిత్యకృత్యం చేశారు. 12,000 నుంచి 13,000 వరకూ విమానాలనూ, హెలికాప్టర్లనూ ఉపయోగించారు. వీటిల్లో 9,000 నుంచి 10,000 వరకూ విధ్వంసమూ అయ్యాయి. అమెరికను సైనికులు 58,000 మందికి పైగా మరణించారు. 3 లక్షల మంది దాకా గాయపడ్డారు. ఇక వియత్నాంకు కలిగిన నష్టం అంతా ఇంతా అని చెప్పలేం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న ఉత్తర వియత్నాంలో 9 లక్షల మంది సైనికులు చనిపోతే అమెరికా మద్దతుతో పాలన సాగిన దక్షిణ వియత్నాంలో 1,85,000 మంది మరణించారు. వియత్నాం పౌరులు 20 లక్షల దాకా చనిపోయారు. యుద్ధానికి మద్దతుగా దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ సైన్యాలను అమెరికా రంగంలోకి దించింది. కొంతకాలం పరోక్షంగా మరికొంతకాలం ప్రత్యక్షంగా 20 ఏళ్లపాటు ఏదో విధంగా వియత్నాంలో అమెరికా యుద్ధం చేసింది. చివరికి ఏమీ చేయలేక 1973లో సైన్యాలను వెనక్కి రప్పించుకోవాల్సి వచ్చింది. పత్రికల్లో వచ్చిన ఫోటోలు, టీవీల్లో ప్రసారమైన యుద్ధ బీభత్సాలను చూసి తమ ప్రభుత్వం సాగిస్తున్నది ధర్మయుద్ధం కాదన్న నిర్ణయానికి వచ్చిన అమెరికా విద్యార్థులూ యువకులూ వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు చేశారు. విదేశీ పాలనను, నియంతృత్వాన్ని సహించలేని ఆలోచన వియత్నాం ప్రజల్లో బలంగా ఉండేది. అదే మొదట్లో ఫ్రాన్స్ వలసపాలనకు వ్యతిరేకంగా, ఆ తర్వాత అమెరికాకు వ్యతిరేకంగా ఉద్యమించేటట్లు చేసింది. రాజకీయ సంకల్పబలం, జాతీయవాదం కలగచేసే ప్రేరణ, విశ్వసించిన భావజాలం కోసం ప్రాణాలొడ్డే త్యాగనిరతి ఉన్న ప్రజల ముందు ఆయుధబలం అంతిమంగా ఓడిపోతుందనే వియత్నాం చరిత్ర నిరూపించింది. నాగరికత విధ్వంసం చేస్తాం.. రాతియుగానికి దేశాన్ని తీసుకువెళతాం.. అనేవి నిజానికి యుద్ధనేరాల కిందకు వస్తాయి. జాతిహనన నేరం కింద కూడా వాటిని లెక్కించాల్సి ఉంటుంది. వియత్నాంలో యుద్ధం మొదలైన కొన్నేళ్ల తర్వాత అమెరికాలో నిరసన ప్రదర్శనలు మొదలైతే ఇప్పుడు ఇరాన్‌పై సాగిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా కొన్ని రోజుల్లోనే అవి అమెరికాలో హోరెత్తాయి. 15 రోజుల కాల్పుల విరమణ తర్వాత ఏం జరుగుతుందో ఇప్పటికైతే చెప్పలేం. ఇంతవరకూ ఇరాన్ అనూహ్య సమరశీలతను ప్రదర్శించింది. అమెరికా, ఇజ్రాయెల్‌ల ఏకపక్ష యుద్ధానికి నాటో దేశాలు సైతం సహాయనిరాకరణ చేయటం ఇరాన్‌కు నైతిక విజయమనే చెప్పాలి. ఇప్పటికైనా అంతర్గతంగా ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టి జనాభిమానాన్ని సంపాదించుకుంటానికి ఇరాన్ పాలకవర్గం ప్రయత్నించాలి. అది జరగనంత కాలం ఏదోరకంగా ప్రమాదం అంచున నిలబడటమే అవుతుంది. పశ్చిమాసియాలో ప్రజాస్వామ్య పోరాటాలకు ఒకనాడు అగ్రగామిగా ఉన్న ఇరాన్ ఆ వారసత్వం నుంచి ఎల్లకాలం తప్పించుకోలేదు! ప్రజలూ దాన్ని ఉపేక్షించి మౌనంగానూ ఉండరు.

## ఆపరేషన్ రోప్ ను సమర్థవంతంగా అమలు చేయాలి: ఎస్పి నరసింహ

**సూర్యాపేట క్రైమ్ ఏప్రిల్ 10 :**

జిల్లాలోని ముఖ్య పట్టణాల్లో ప్రజల అవసరాల దృష్ట్యా రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉన్నదని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ లు, సూర్యాపేట పట్టణ, కోదాడ పట్టణ ఇన్స్ పెక్టర్ లు, ట్రాఫిక్ పోలీస్ లకు సమావేశం నిర్వహించిడం జరిగినది. పట్టణ కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యను అధిగమించాలని రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులను సర్దుబాటు చేయాలని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఆధునికరించాలని వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆపరేషన్ రోప్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి పాదాచారులకు పౌరులకు వాహనదారులకు ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు డిఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనీవాస్ రెడ్డి, సూర్యాపేట కోదాడ పట్టణ ఇన్స్ పెక్టర్ లు వెంకటయ్య, శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐలు సాయిరాం, అంజిరెడ్డి పాల్గొన్నారు. ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ అద్దాలు, సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా కె.నరసింహ ఐపిఎస్ గారు. ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని ఎస్పి సూచించారు. సూర్యాపేట, కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ  కళ్ళజోడు పంపిణీ




చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు డిఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనీవాస్ రెడ్డి, సూర్యాపేట కోదాడ పట్టణ ఇన్స్ పెక్టర్ లు వెంకటయ్య, శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐలు సాయిరాం, అంజిరెడ్డి పాల్గొన్నారు. ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ అద్దాలు, సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా కె.నరసింహ ఐపిఎస్ గారు. ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని ఎస్పి సూచించారు. సూర్యాపేట, కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ  కళ్ళజోడు పంపిణీ చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు డిఎస్పీ లు ప్రసన్న కుమార్, శ్రీనీవాస్ రెడ్డి, సూర్యాపేట కోదాడ పట్టణ ఇన్స్ పెక్టర్ లు వెంకటయ్య, శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐలు సాయిరాం, అంజిరెడ్డి పాల్గొన్నారు. ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి. ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ అద్దాలు, సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా కె.నరసింహ ఐపిఎస్ గారు. ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని ఎస్పి సూచించారు. సూర్యాపేట, కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎస్పీ  కళ్ళజోడు పంపిణీ చేశారు. సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు.ఎస్ఐలు సాయిరాం, అంజిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు

**ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది.ఎస్పీ కె నరసింహ**

**సూర్యాపేట క్రైమ్ ఏప్రిల్ 10 :**



రైతులు రోడ్లపై ధాన్యము ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని, రైతులు ధాన్యం రోడ్లపై ఆరబోయడం ప్రమాదకరమని ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయవద్దని జిల్లా ఎస్పీ నరసింహ  అన్నారు. శుక్రవారం పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం ఆరబోయడం వల్ల వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు. రైతులు గమనించి సహకరించాలి అన్నారు. రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యం కప్పను వాహనదారులు గమనించక  ప్రమాదాలకు గురౌతు ప్రాణాలు కోల్పోతున్నారు, క్షతగాత్రులు అవుతున్నారు అని  గుర్తు చేశారు. ధాన్యం అరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి ఎవ్వరూ ప్రాణాలు కోల్పోవద్దు అని కోరారు, కావున రైతులు గమనించి రోడ్లపై ధాన్యం. ఆరబోయవద్దు అని విజ్ఞప్తి చేశారు. పోలీసు సూచనలు పాటిస్తూ సహకరించాలి అన్నారు. పోలీసు అధికారులు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి, రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రాత్రి వేళ పశువులను వదిలి పెట్టవద్దు అని ఎస్పీ కోరారు, వేసవి కాలంలో మేతకోసం పశువులను వదిలిపెట్టడం వల్ల అవి రోడ్లపై వస్తున్నాయి వాహనదారులు గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు అన్నారు.

# జలజీవన్ మిషన్ కింద ఐదు రూపాయలు పెట్టిన నీళ్లు కరువే

**మేము ఎవరికీ చెప్పుకోవాలి అంటున్న గ్రామ ప్రజలు**

**నందవరం నుంచి కనకవీడు 7.కిలోమీటర్లు**

**నేను వచ్చినప్పుడు మీకు నీళ్లు**

**ఎవరికి చెప్పుకోండి అంటున్న యాజమాన్యాలు**

**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 10**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనక వీడు గ్రామంలో జలజీవన్ మిషన్ కింద ఐదు రూపాయలు నీళ్లు కొనుకోవడం జరుగుతుంది అయితే జలజీవన్ మిషన్ కింద ఎవరైతే మెయింటెనెన్స్ చేస్తున్నారు వాళ్ళు సరైన సమయానికి నీళ్లు అందించకపోవడం వల్ల ప్రజలు నీళ్లు లేక అల్లాడుపోతున్నారు సంబంధించి అధికారులు ఇలాగైతే ఎలా అని ప్రజలు చెప్పుకోలేకపోతున్నారు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వరు ఉదయం 7 గంటల నుంచి , 11:00 గంటలు ఇంతవరకు నీళ్లు రాలే ప్రజలు బిందెలు తీసుకొని ఎమ్మిగనూరు నుంచి వచ్చినటువంటి వాటర్ సప్లై పది రూపాయలు పెట్టి కొనుక్కొని తాగుతున్నారు గ్రామీణ ప్రాంతాల్లో



జనజీవన్ మిషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం ప్రభుత్వానికి చెడ్డపేరు చేస్తున్న నందవరం మండలంలో ఎవరైతే మెయింటినెన్స్ చేస్తున్నారో వాళ్లు ప్రజలు దాహం తీర్చడానికి ఉన్నారా లేక వాళ్ళు వచ్చినప్పుడు ప్రజలకు నీళ్లు పోస్తున్నారా తెలుసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇలాగైతే తాగడానికి సరైన సమయానికి తాగడానికి నీళ్లు లేకపోవడం ప్రజలు వాపాస్ పోతున్నారు. ప్రజలకి దాహం తీర్చాలని ట్యాంకర్లు పెడితే ఎక్కడికి



పోతున్నావని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పొలాలకి వెళ్లే వాళ్ళు ఇబ్బంది పడుతున్నారు. అన్నిటినీ కన్నా నీళ్లే ముఖ్యమని కొంతమంది నీళ్లు లేకుండా ఏం పని చేయలేమని చెప్పుకుంటున్నారు రీఛార్జ్ చేసిన కార్డులో డబ్బులు వేపించుకొని ప్రజలను సతాయిస్తున్నారు ఒకసారి తెలుసుకోవాలని అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**గోనెగండ్ల నందవరం మండలంలో తాగునీటి కరువు లేకుండా చూడాలి సమస్యలు చెప్పుకుంటున్న కార్యకర్తలు**

**అధికారులతో ఫోన్ మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 10**

ఎమ్మిగనూరు ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధించిన సమస్యలు, నీళ్ల సమస్య కొత్త పెన్షన్లు, సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ శాఖ సమస్యలు తదితర అంశాలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సూచించారు. గోనేగండ్ల నందవరం మండల కేంద్ర నాయకులతో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త వీఎంఖా యాప్ వినియోగంపై దృష్టి పెట్టాలని, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరాలదొడ్డి గ్రామంలోని చెరువును నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత






**ఎమ్మిగనూరు కళ్ల వెలుగు ఏప్రిల్ 10**

ఈ సందర్భంగా సిరాలదొడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 4 దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదట 10 రోజుల్లో పనుల గుర్తింపు, అనంతరం నిధుల మంజూరు, తరువాత 70 రోజుల్లో పనుల అమలు, చివరగా 5 రోజులు రిపోర్టింగ్ మరియు డాక్యుమెంటేషన్ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు జరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఎర్రకోట



గ్రామం సమీపంలోని ఎల్ఎల్సీ కాలువను శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు,



నీటి సంఘాల ప్రతినిధులు, ఎల్ఎల్సీ ఏఈ, సంబంధిత శాఖల సిబ్బంది, మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'వైశాఖి' వేడుకలకు కేటీఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, ఏప్రిల్ 10 : పల్లె వెలుగు**

సిక్కు సమాజం అత్యంత పవిత్రంగా జరుపుకునే ఖల్సా సాజన దివస్ – వైశాఖి వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సాదర ఆహ్వానం అందింది. అమీర్‌పేట్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో వచ్చే వారం నిర్వహించనున్న ఈ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ గురుద్వారా ప్రతినిధులు ఈరోజు కేటీఆర్‌ను మర్యాదపూర్వక కలిశారు. మాజీ మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో అమీర్‌పేట్ గురుద్వారా కమిటీ ప్రెసిడెంట్ ఎస్. దర్శన్ సింగ్ నేతృత్వంలోని బృందం కేటీఆర్‌కు ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా సిక్కు సోదరులతో కేటీఆర్ కొద్దిసేపు ముచ్చటించి వేడుకల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే మంగళవారం అంటే ఏప్రిల్ 14వ తేదీన మధ్యాహ్నం 1:30 గంటలకు అమీర్‌పేట్‌లోని శ్రీ గురు గోవింద్ సింగ్‌జీ మల్టీపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ (మున్సిపల్ ప్లే గ్రౌండ్స్)లో ఈ ప్రధాన కార్యక్రమం జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసి సిక్కు సమాజానికి అండగా నిలవాలని ప్రతినిధులు కేటీఆర్‌ను కోరారు. పంజాబ్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రముఖ మత ప్రచారకుల చేత గుర్బానీ కీర్తనలు మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వివరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలకు నగరం నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. ఈ వైశాఖి వేడుకలకు సుమారు 8,000 నుండి 8,500 మంది వరకు భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని కమిటీ ప్రతినిధులు కేటీఆర్‌కు తెలిపారు. సిక్కుల చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖల్సా పంత్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, గురు సాహెబ్ ఆశీస్సులు పొందేందుకు కేటీఆర్ రాక తమకు ఎంతో సంతోషాన్నిస్తుందని వారు పేర్కొన్నారు. సిక్కుల సంప్రదాయం ప్రకారం కేటీఆర్‌ను సత్కరించి వేడుకలకు ఆహ్వానించారు. తెలంగాణలో అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తామని, గంగా జమున తహజీబ్ సంస్కృతిని కాపాడుతామని ఈ సందర్భంగా కేటీఆర్ పునరుద్ఘాటించారు. సిక్కు సోదరులు హైదరాబాద్ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్రను ఆయన ప్రశంసించారు. అమీర్‌పేట్ గురుద్వారా కమిటీ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. వీలైనంత వరకు ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని ఆయన ప్రతినిధులకు హామీ ఇచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు మరియు ఇతర ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైశాఖి వేడుకల నిర్వహణకు సంబంధించి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. నగరంలో సిక్కు సమాజం జరుపుకునే అతిపెద్ద వేడుకల్లో ఇది ఒకటి కావడంతో, పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. ఆధ్యాత్మికతతో పాటు సామాజిక ఐక్యతను చాటేలా ఈ వైశాఖి ఉత్సవాలు సాగనున్నాయి.

# భార్య, ఇద్దరు బాలికల హత్య కేసులో 9 మంది అరెస్ట్

**- ఆడపిల్ల పుడుతుందనే అపనమ్మకంతో దారుణం**

**- వరంగల్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఘటన**

**- టెక్నాలజీతో కేసు ఛేదించిన పోలీసులు**

**వరంగల్, ఏప్రిల్ 10 పల్లె వెలుగు**

ఆడపిల్లలను జన్మనిస్తుందనే అపనమ్మకంతో భార్యతో పాటు ఇద్దరు చిన్నారులను హత్య చేసిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు యం.డి అజారుద్దీన్‌తో పాటు మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేయగా, ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన సమాజాన్ని తీవ్రంగా కలవరపరిచింది. పోలీసుల వివరాల ప్రకారం వరంగల్ జిల్లా పున్నెలు గ్రామానికి చెందిన అజారుద్దీన్ 2016లో ఫరహాత్‌ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు జన్మించారు. అయితే కుమారుడు పుట్టాలనే కోరికతో నిందితుడు, అతని కుటుంబ సభ్యులు బాధితురాలిపై ఒత్తిడి తెచ్చినట్లు వెల్లడైంది. 2021, 2022లో గర్భం దాల్చిన సమయంలో లింగ నిర్ధారణ చేయించి ఆడపిల్ల పుడుతుందని తెలుసుకుని బలవంతంగా గర్భస్రావాలు చేయించినట్లు పోలీసులు తెలిపారు. ఇదే సమయంలో మరో మైనర్ బాలికతో సంబంధం పెట్టుకున్న నిందితుడు ఆమెను వివాహం చేసుకోవాలని భావించాడు. భార్య, పిల్లలు ఉన్న కారణంగా ఆ బాలిక నిరాకరించడంతో వారిపై కక్ష పెంచుకున్నాడు. చివరికి వారిని హతమార్చాలని పథకం రచించి అమలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నెల 1వ తేదీ రాత్రి ఐస్‌క్రీమ్ తినిపిస్తానని చెప్పి భార్య, పిల్లలను స్విమ్మింగ్ పూల్ వద్దకు తీసుకెళ్లాడు. ముందుగానే సీసీ కెమెరాలు, విద్యుత్ నిలిపివేసి ప్రణాళిక ప్రకారం ముగ్గురినీ నీటిలో ముంచి హత్య చేశాడు. అనంతరం ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు నాటకం ఆడినప్పటికీ, బాధితురాలి కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాలను వినియోగించి నిందితుడి కుట్రను పోలీసులు బయటపెట్టారు. ఈ కేసులో అజారుద్దీన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది, ఇతర



సహాయకులను కలిపి మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన పోలీసు అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, మహిళలపై హింసకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com